TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

న్యాయమిత్ర న్యూస్

నమస్తే భారత్

NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేదికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నెలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనకు, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులకు మరియు వాటికీ సంబంధించిన సమాచారం, సాక్ష్యాలతో మాకు తెలియపరచగలరు


- ఎడిటర్ డెస్క్ - 9490617666

మల్కాజిగిరి సంపుటి : 01 సంచిక : 84 శనివారం, ఏప్రిల్ 18, 2026, పేజీలు - 08 వెల : 4/-

## మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ పనులు

### - ప్రభుత్వానికి మాట రానివ్వద్దని సీఎం ఆదేశాలు

హైదరాబాద్ :కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనులు ఎన్డీఎస్ఏ మార్గదర్శకా లకు అనుగుణంగానే చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దిల్లీలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి బ్యారేజీల ప్రస్తుత స్థితిగతులపై అధికారు లు, ఇంజినీర్లతో సమీక్ష నిర్వహించారు. బ్యారేజీల పునరుద్ధరణ పనుల కోసం ఏర్పాటు చేసిన స్టీరింగ్ కమిటీ కన్వీనర్ కల్నల్ పరీక్షిత్ మెహ్రాతో ముఖ్యమంత్రి మాట్లాడారు. బ్యారేజీల తనిఖీలు, బోరు బావుల తవ్వకాలు, పనుల వేగాన్ని పెంచడానికి తీసుకున్న చర్యల పురోగతి గురించి ఆయన ఆరా తీశారు.ప్రభుత్వానికి ఎటువంటి మాట రానివ్వకూడదు : ఈ మేరకు మేడిగడ్డ బ్యారేజీ వద్ద బోర్ల తవ్వకాల పనులు ఈ నెల చివరి నాటికి ఊపందుకొంటాయని కల్నల్ పరీక్షిత్ వివరించినట్లు తెలిసింది. పునరుద్ధరణ పనుల వేగాన్ని ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ పనులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఉద్ఘాటిస్తూ తాత్కాలిక చర్యలకు పాల్పడటం లేదా పనులను అసంపూర్ణంగా వదిలేయడం వంటివి చేయకూడదని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ప్రభుత్వానికి ఎటువంటి మాట రానివ్వద్దని, ఇబ్బందులకు ఎలాంటి తావు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారుపూర్తి స్థాయిలో వినియోగంలోకి రావాలి : గత ప్రభుత్వం ఇలాంటి నిర్లక్ష్యపూరిత పనులు చేసి



అనేక తప్పిదాలు చేయడం వల్లే ఈ బ్యారేజీలు నిరుపయోగంగా ఉండిపోయాయని రేవంత్ పేర్కొన్నారు. ఇటువంటి తప్పులు మళ్లీ జరగకుండా చూసుకోవాలని, బ్యారేజీలను చాలా పకడ్బందీగా పునరుద్ధరించి వాటిని పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. ఈ సమావేశంలో ప్రభుత్వ కార్యదర్శులు శ్రీధర్, సందీప్‌కుమార్ సుల్తానియా, రామగుండం సీఈ శ్రీనివాస్ గుప్తా, మాణిక్? రాజ్?, ఇతర ఇంజినీర్లు పాల్గొన్నారు. మేడిగడ్డకు వెళ్లి పరిశీలించనున్న బీఆర్ఎస్ పార్టీ నేతలు : ఇదిలా ఉండగా మేడిగడ్డ ఆనకట్ట మరమ్మతుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నేతలు అక్కడకు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లనున్నారు. ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాలకు చెందిన పార్టీ నేతలు కొందరు శనివారం రోజున మేడిగడ్డ ఆనకట్టను పరిశీలించనున్నారు. ఈ నెల 20న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడిగడ్డ పర్యటనకు వెళ్లనున్నారు. ఆనకట్ట మరమ్మతుల ప్రక్రియను పరిశీలించను న్నారు. దాంతో రెండు రోజుల ముందే అక్కడకు వెళ్లి ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగట్టాలని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. పునరుద్ధరణ పనుల కోసం స్టీరింగ్ కమిటీ ఏర్పాటు : కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని బ్యారేజీల పునరుద్ధరణ పనులు వేగం పెంచడానికి ప్రభుత్వం దృష్టి పెట్టింది. రూ.వేల కోట్ల విలువైన సాగునీటి పథకాన్ని అతి త్వరలో వినియోగంలోకి తీసుకొచ్చేలా కసరత్తు చేస్తోంది. దానికి తగ్గట్టుగా బ్యారేజీల పునరుద్ధరణకు పరీక్షిత మెహ్రా నేతృత్వంలో స్టీరింగ్ కమిటీ ఏర్పాట్లు చేసినట్లు ఇటీవల ఉత్తమ్ కుమార్ పేర్కొన్నారు.

## బీసీ కార్పొరేషన్ ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు



హైదరాబాద్, ఏప్రిల్ 17 : బీసీ సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. (శుక్రవారం) తెలంగాణ సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ బాలమయాదేవి , బీసీ గురుకులాల సెక్రెటరీ సైదులు , ఎండీ మల్లయ్య బట్టు, అలోక్ కుమార్ హాజరయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. బీసీ సంక్షేమ శాఖలో పెండింగ్ అంశాలపై ఈ సమీక్షా సమావేశంలో చర్చించామని పేర్కొన్నారు. బీసీ విదేశీ విద్యానిధికి సంబంధించి లబ్ధిదారుల ఎంపికపై సమావేశంలో మాట్లాడామని తెలిపారు.బీసీ కార్పొరేషన్ ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బీసీ గురుకులాల్లో ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించాలని నిర్ణయించామని అన్నారు. హాస్టళ్లు, గురుకుల పాఠశాలల అద్దెలు ఎప్పటికప్పుడు చెల్లించేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. వచ్చే విద్యా సంవత్సరం సమయానికి విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్, బూట్లు చేరాలా చర్యలు చేపట్టాలని నిర్ణయించామన్నారు. కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు పెండింగ్ లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. కాటమయ్య రక్షణ కవచాలను.. శిక్షణ ఇచ్చిన వారికి కిట్స్ అందజేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## ఉప్పల్ మెట్రో స్టేషన్‌కు బాంబు బెదిరింపు



హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలోని రద్దీగా ఉండే ఉప్పల్ మెట్రో స్టేషన్‌లో బాంబు ఉందంటూ వచ్చిన ఒక ఫోన్ కాల్ శుక్ర వారం నాడు తీవ్ర కలకలం సృష్టించింది. ఎవరో గుర్తు తెలియని వ్యక్తి మెట్రో సిబ్బందికి ఫోన్ చేసి, స్టేషన్‌లో బాంబు పెట్టినట్లు బెదిరించాడు. దీంతో ఒక్కసారిగా స్టేషన్ పరిసరాల్లో ఆందోళన నెలకొంది. సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించ డంతో వారు రంగంలోకి దిగారు.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, బాంబ్ స్క్వాడ్ మరియు డాగ్ స్క్వాడ్ బృందాలతో స్టేషన్‌కు చేరుకున్నారు. ప్రయాణికులను అప్రమత్తం చేస్తూ స్టేషన్ లోని ప్రతి మూలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తరబడి గాలించారు. అయితే, ఎక్కడా ఎలాంటి బాంబు గానీ, పేలుడు పదార్థాలు గానీ లభించకపోవడంతో 'ఫేక్ కాల్' అని పోలీసులు నిర్ధారించారు.

## నార్త్ - సౌత్ యుద్ధం అంటూ విషం చిమ్ముతున్నారు

హైదరాబాద్, ఏప్రిల్ 17: మహిళా రిజర్వేషన్ బిల్లు సవరణ, నియోజకవర్గాల పునర్విభజన అంశాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. విపక్షాలు రాజకీయ దురుద్దేశంతో, ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నాయని ఆయన మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలును అడ్డుకోవాలనే తప్పుడు ఆలోచనతో ప్రతిపక్షాలు రాజకీయ విమర్శలు చేస్తున్నాయని కిషన్ రెడ్డి విమర్శించారు. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందంటూ అపోహలు సృష్టించడం సరికాదని ఆయన హితవు పలికారు. ప్రతిపక్షాలు పార్లమెంట్ సాక్షిగా పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నాయని, ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడం వారి రాజకీయ ప్రయోజనాల కోసమేనని ధ్వజమెత్తారు.కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 'దక్షిణ భారతదేశానికి న్యాయం చెయ్యడమే మోదీ ఫార్ములా. న్యాయమా, అన్యాయమా అనే దానిపై చర్చకు సిద్ధమా? అసదుద్దీన్ హైబ్రిడ్ ఫార్ములా ఇది, రేవంత్ రెడ్డి ఫార్ములా కాదు. మజ్లిస్ పార్టీ మహిళ రిజర్వేషన్లకు వ్యతిరేకం. ఈ పార్టీ కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను కలిపింది. కాంగ్రెస్ ప్రభుత్వం మజ్లిస్ పార్టీకి లొంగిపోయి పనిచేస్తోంది. 360 మంది తెలంగాణ ఉద్యమకారులను అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం




కాల్చి చంపింది. తెలంగాణ చివరి దశ ఉద్యమంలో 1200 మంది ఆత్మ బలిదానం చేసుకున్నారు. పార్లమెంట్లో బిల్లు పెట్టినప్పుడు కాంగ్రెస్ ఎంపీలే కారం పొట్లాలు, పెప్పర్ స్ప్రేలు కొట్టారు. తెలంగాణ విభజనపై ఎంపీ తేజస్వి సూర్య చేసిన తన వ్యాఖ్యలు తప్పు అయ్యాయని ఒప్పుకున్నారు. మహిళ రిజర్వేషన్, నియోజకవర్గాల పెంపు బిల్లును అడ్డుకునేవారు చరిత్రహీనులుగా మిగిలిపోతారు. దక్షిణాది రాష్ట్రాలకు నరేంద్ర మోదీ న్యాయం చేస్తున్నారు' అని అన్నారు.

## శాస్త్రిపురం ఆర్‌వోబీని

### ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్ :పాతబస్తీ వాసులకు గుడ్ న్యూస్. శాస్త్రిపురం రైల్వే ఓవర్ బ్రిడ్జిని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ పాల్గొన్నారు. 490 మీటర్ల పొడవు, 16.6 మీటర్ల వెడల్పుతో నాలుగు వరుసలుగా ఈ ఆర్‌వోబీని నిర్మించారు.మైలార్‌దేవ్‌పల్లి నుంచి వట్టేపల్లి మీదుగా ఫలక్‌నుమా ఆర్టీసీ డిపోలను అనుసంధానించే ఈ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.71 కోట్లు ఖర్చు చేసింది. సికింద్రాబాద్-ఫలక్‌నుమా-శివరాంపల్లి రైల్వే లైన్ మధ్యలో ఇన్నాళ్లూ శాస్త్రిపురం వద్ద లెవల్ క్రాసింగ్ కారణంగా ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. రైల్వే గేటు పడినప్పుడల్లా భారీగా ట్రాఫిక్ నిలిచిపోయేది. దీని వల్ల పెద్ద ఎత్తున ఇంధనం కూడా వృథా అయ్యేది. ప్రయాణికులు నిరీక్షించలేక అసహనానికి గురయ్యేవారు. ఇప్పుడు ఉద్దంగడ్డ రైల్వే గేటు వద్ద నిర్మించిన శాస్త్రిపురం ఆర్వోబీ అందుబాటులోకి రావడంతో మైలార్‌దేవ్‌పల్లి నుంచి వట్టేపల్లి మీదుగా ఫలక్‌నుమా ఆర్టీసీ డిపోకు ప్రయాణించే వారికి 30 నిమిషాల సమయం ఆదా అవుతుంది.శాస్త్రిపురం ఆర్‌వోబీ పనులకు జీహెచ్ఎంసీ 2017లోనే ఆమోదం తెలిపింది. కానీ భూసేకరణ ఆలస్యం కావడం, రైల్వే శాఖ అనుమతుల కారణంగా ఈ ప్రాజెక్టు మొదలుకావడానికి మరో నాలుగేళ్లు సమయం పట్టింది. 2022లో ఈ వంతెన పనులు జోరందుకున్నాయి. ఇన్నేళ్ల నిరీక్షణ తర్వాత గత నెల మార్చి నాటికి ఈ ఆర్‌వోబీ పనులు పూర్తయ్యాయి. ఈ ఆర్‌వోబీ కోసం ప్రయాణికులు ఎంతగా ఎదురు చూశారంటే.. అధికారికంగా ప్రారంభించడానికి ముందే.. బారికేడ్లను తొలగించి మరీ అడపాదడపా దీని మీదుగా రాకపోకలు సాగించారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై మా ప్రభుత్వానికి ఎలాంటి దురుద్దేశం లేదు



ఢిల్లీ, ఏప్రిల్ 17 : కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డికి, తమ ప్రభుత్వానికి ఎలాంటి దురుద్దేశం లేదని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈనెల 20వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి మేడిగడ్డ బ్యారేజ్‌ను పరిశీలిస్తామని పేర్కొన్నారు. (శుక్రవారం) ఢిల్లీ వేదికగా మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఛైర్మన్ అనిల్ జైన్‌తో కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజ్ మరమ్మతులు, పునరుద్ధరణపై చర్చించామని తెలిపారు. గోదావరి వరదలు వచ్చేలోగా సాయిల్ టెస్టింగ్, డిజైన్లు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంపై కేసీఆర్ హయాంలో చేసిన పొరపాటు తెలంగాణ ప్రజలకు తెలుసునని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరాన్ని నిర్మించారని, అది కూలిపోయిందని అన్నారు. కాళేశ్వరంపై దాదాపు రూ.97 వేల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేసి ఆ ప్రాజెక్టు నిర్మించారని తెలిపారు. కాళేశ్వరంపై ప్రతి ఏడాది రూ.10వేల కోట్ల వడ్డీ కడుతున్నామని తెలిపారు. ప్రజాధనం ఉపయోగించడంతోనే దాన్ని ఎలా రిపేర్ చేయాలో ఆలోచించి ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు అన్నీ విషయాలు గమనిస్తున్నారని అన్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ డ్యామేజ్ సాయిల్ డిజైన్ల ఖర్చులను కాంట్రాక్ట్ సంస్థలే భరిస్తాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## తేజస్వి సూర్యపై పోలీసులకు బీఆర్ఎస్ ఫిర్యాదు

ఢిల్లీ, ఏప్రిల్ 17: బీజేపీ యువ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ తేజస్వి సూర్య పార్లమెంటులో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీ య దుమారం రేపుతున్నాయి. తెలంగాణ ఏర్పా టును పాకిస్థాన్ విభజనతో పోల్చారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమె త్తారు. ఈ అంశంపై ఆయన ఢిల్లీలో పోలీసు లకు ఫిర్యాదు చేసిన వ్యవహారం చర్చనీయాం శమైంది.ఎంపీ తేజస్వి సూర్యపై పోలీసులకు ఫిర్యాదు.లోక్‌సభ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో తేజస్వి సూర్య చిక్కుల్లో పడ్డారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారంటూ బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆయనపై ఢిల్లీలో పోలీసులకు ఫిర్యాదు చేశారు.శ్రీనివాస్ గౌడ్ ఫిర్యాదులో ఏముందంటే..?ఢిల్లీలోని పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌లో శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ ఫిర్యాదు నమోదైంది. ఈ సందర్భంగా ఆయన ఎంపీ వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ విభజన ప్రక్రియను పాకిస్థాన్ ఏర్పాటుతో లేదా దేశ విభజనతో పోల్చడం అత్యంత హేయమని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. వందలాది మంది బలిదానాలు, దశాబ్దాల పోరాటం తర్వాత సిద్ధించిన తెలంగాణను ఇలా అవమానించడం రాష్ట్ర




ప్రజల భావాలను గాయపరచడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటు వేదికగా ఓ బాధ్యతాయుతమైన పదవిలో ఉండి, ఓ రాష్ట్రం పట్ల ఇంతటి వివక్షతో మాట్లాడటం సరికాదని విమర్శించారు.చట్టపరమైన చర్యలకు డిమాండ్..తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచిన తేజస్వి సూర్యపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ గౌడ్ పోలీసులను కోరారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఓ చారిత్రక ఘట్టాన్ని తక్కువ చేసి చూపడం రాజ్యాంగ విరుద్ధమని వాదించారు. 'తెలంగాణ అంటే పోరాటాల గడ్డ' అని.. అలాంటి పవిత్రమైన ఉద్యమ ఫలితాన్ని పాకిస్థాన్‌తో పోల్చడం తేజస్వి సూర్య అజ్ఞానానికి పరాకాష్ట అని ధ్వజమెత్తారు. ఆయన వెంటనే తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## కేటీఆర్ పాదయాత్ర ఇప్పుడెందుకు



హైదరాబాద్, ఏప్రిల్ 17 : పదేళ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉందని.. పాదయాత్ర చేస్తానని మాజీ మంత్రి కేటీఆర్ ఇప్పుడు ఎందుకు అంటున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. పదేళ్లు అధికారంలో ఉండి ఆయన ఎందుకు ప్రజల్లోకి పోలేదని నిలదీశారు. తెలంగాణలో అన్నివర్గాల కు అధికారం రావాలన్నదే తన ధ్యేయమని వ్యాఖ్యానించారు. అందరికీ అధికారమని మాట్లాడుతారని.. దీనిని ఆచరణలోకి తీసుకురావాలని తాను ప్రారంభించాకే తనకు కష్టాలు వచ్చాయని పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి పెట్టబోయే పార్టీకి మారోజు వీరన్న అనుచరులు, సీపీయూఎస్ఐ, దళిత బహుజన రాజ్యాధికార సంస్థ మద్దతు ఇచ్చారని తెలిపారు. (శుక్రవారం) జాగృతి కార్యాలయంలో కవితను పలువురు కలిశారు. ఆమెను కలిసిన వారిలో సీపీయూఎస్ఐ కేంద్ర కమిటీ కార్యదర్శి కోదండం, రాష్ట్ర కార్యదర్శి వెంకన్న, దళిత బహుజన రాజ్యాధికార కన్వీనర్ గుడిపల్లి రవన్న, మారోజు వీరన్న సహచరులు కిషన్ నాయక్ సహా పలువురు నాయకులు ఉన్నారు. ఈసమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు.సామాజిక తెలంగాణ సాధించే వరకు పోరాటం చేస్తా..ప్రతి కష్టాన్ని పాఠంగా భావిస్తూ.. సామాజిక తెలంగాణ సాధించే వరకు పోరాటం చేస్తానని కవిత స్పష్టం చేశారు. సర్వోదయ తెలంగాణ తన లక్ష్యమని.. అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. మారోజు వీరన్న అనుచరుల మద్దతు ఎంతో శక్తిని ఇస్తుందని అన్నారు. తమతో మారోజు వీరన్న అనుచరులు కలవటమంటే ఇక తమను ఆపే శక్తే లేదని పేర్కొన్నారు. ఏదైనా శని ఉంటే.. అది తొలగిపోవడం కోసమే తాను వారణాసి వెళ్లి పూజలు చేశానని ప్రస్తావించారు. తాను పెట్టే పార్టీ సక్సెస్ కావాలని కోరుకున్నానని తెలిపారు. బీఆర్ఎస్‌కు చెందిన కొందరు మాజీ ఎమ్మెల్యేలు తనను కలిశారని.. పేర్లు మాత్రం తాను బయటకు చెప్పనని అన్నారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్‌ను ముందుగా టార్గెట్ చేశానని తెలిపారు. తనను ఆ పార్టీ సస్పెండ్ చేసిందని కవిత ప్రస్తావించారు.

# పిఆర్సీని వెంటనే అమలు పరచాలి

**- టిజిఇజేఏసి మరిపెడ మండల అడిషనల్ సెక్రటరీ జనరల్ కీసర రమేష్ రెడ్డి**



**నమస్తే భారత్ :-మరిపెడ**
తెలంగాణ రాష్ట్రంలోని 15.25 లక్షల ఉద్యోగుల యొక్క 206 సంఘాలకు సంబంధించిన తెలంగాణ ఉద్యోగుల, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల, కార్మికుల మరియు పెన్షనర్స్ (టిజిఇజేఏసి) యొక్క రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో తీసుకున్న తీర్మానాల మేరకు దశల వారీ ఆందోళనలలో భాగంగా ఈ రోజు స్థానిక తహశీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ కృష్ణవేణి కి వినతి పత్రం ఇచ్చినట్లు టిజిఇజేఏసి మరిపెడ మండల అడిషనల్ సెక్రటరీ జనరల్ కీసర రమేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక పెండింగ్లో ఉన్న (4) ప్రధాన సమస్యలను పరిశీలించి, వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము అన్నారు. పి.ఆర్.సి. కమిటీ ఏర్పాటుచేసి దాదాపుగా 30 నెలలు పూర్తయిన నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు 51% ఫిట్మెంట్తో తెలంగాణలో 2వ పి.ఆర్.సి.ని అమలు చేయాలని, పి.ఆర్.సి. కాలాన్ని ఎట్టి పరిస్థితుల్లో పొడిగించవద్దని పి.ఆర్.సి. నివేదికను వెంటనే తెప్పించి, జూన్ 2లోపు అమలుచేయాలని లేనట్లయితే టిజిఇజేఏసి కార్యాచరణ ఉంటుందని ప్రభుత్వానికి తెలియచేస్తున్నాము అన్నారు. ప్రభుత్వం పెండింగ్ బిల్లులు నెలకు రూ.700 కోట్లు విడుదల చేసినప్పటికీ, రాష్ట్రంలో నెలకు సగటున 600 మంది ఉద్యోగులు రిటైర్ అవుతుండటంతో బకాయిలు భారీగా పేరుకుపోతున్నాయి అన్నారు. కావున ఏకమొత్తంగా పెండింగ్లోవున్న రూ॥ 13,000 కోట్లు వెంటనే ఏకమొత్తంగా విడుదల చేసి పెన్షనర్స్ కుటుంబాలు ఇబ్బందులు పడకుండా చూడాలి అన్నారు. ఉద్యోగుల ఆరోగ్యకార్డులపై మంత్రివర్గ ఉపకమిటీ ఇప్పటికే నిర్ణయం తీసుకున్నప్పటికీ దీన్ని వెంటనే అమలు చేస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పలుమార్లు టిజిఇజేఏసి.తో జరిపిన సమావేశాలలో చెబుతున్నప్పటికీ అమలుకావడం లేదు. దీనివల్ల ఉద్యోగులు పెన్షనర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త ఇ హెస్ స్కీం విధివిధానాలను వెంటనే రూపొందించి మే 1వ తేదీ నుండి ఉద్యోగులు మరియు పెన్షనర్లకు వైద్యసేవలు అందించేలా తక్షణ చర్యలు తీసుకోవాలి అన్నారు. రాష్ట్రంలో కాంట్రిబ్యూషన్ పెన్షన్ (సిపిస్ )ను రద్దుచేసి పాత పెన్షన్ స్కీం ఓ పి ఎస్ ను పునరుద్ధరణ చేయాలి అన్నారు. 01-09-2004 కంటే ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన ఉద్యోగులకు వెంటనే పాత పెన్షన్ స్కీం ఓ పి ఎస్.ను అమలు చేయాలి అన్నారు. పైన తెలిపిన (4) ప్రధాన డిమాండ్లతోపాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకూ పెండింగ్లో వున్న వాటిని సత్వరమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో టిజిఇజేఏసి నాయకులు లింగా నాయక్, లింగాల మహేష్ గౌడ్,హఫీజర్,అర్జున్, కరుణాకర్,జనార్ధనాచారి, ప్రసాద్,రాంమోహన్,లింగన్న,లెనిన్, వెంకన్న,విశ్వనాథం, లింగయ్య,రాజశేఖర్,సృజన, రజిత,సరళాదేవి, మంగూ,శరత్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాంపురం ప్రాథమిక పాఠశాలలో వీడ్కోలు సమావేశం



**నమస్తే భారత్ :-మరిపెడ** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని సీతారాంపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అదరోహించాలని క్రమశిక్షణతో,అకుంటిత దీక్షతో పట్టుదలతో విద్యనభ్యసించి భావి భారత పౌరులుగా భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గుగులోత్ మంగీలాల్,లింగాల మహేష్ గౌడ్,కవిత,వెంకటేశ్వరరావు సందీప్ కుమార్, ఆదిలక్ష్మి,సారిక,విద్యార్థిని,విద్యార్థులు. తదితరులు పాల్గొన్నారు.

# ఆధారాలు లేకుండానే అవినీతి ఆరోపణలు చేయడం ఎంత వరకు నిజం

**- బి.ఆర్.ఎస్.పార్టీ ములుగు నియోజవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి నోటీసులు ఎందుకు పంపించారో అవగాహన లేనట్టుంది అని ఎద్దేవ చేసిన ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి**

**ములుగు జిల్లా(ప్రతినిధి)నమస్తే భారత్**
కావాలని మీ పార్టీ అవినీతి ఆరోపణలు చేస్తుంటే మీపార్టీ బాధ్యుడు అధ్యక్షుడు కేసీఆర్ నోటీసులు పంపించడం జరిగింది పదే పదే అసత్య ప్రచారాలు చేస్తూ సీతక్క కీర్తిని ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీయాలని చూస్తున్న మీ పార్టీ కార్యకర్తల తీరును చెప్పడానికి నోటీసులు పంపించడం జరిగింది అయిన నీకు కనీస అవగాహన ఉంటే కదా నోటీసుల గురించి తెలిసేది ఒకవేళ సీతక్క అవినీతి చేస్తే నిరూపించండిసీతక్క నోటీసులు పంపించారు కదా ఇంకా మీకు భయమెందుకు
ఇన్ని రోజులు అంగన్వాడీ స్కాం అని మాట్లాడిన మీ నోర్లు ఒక్కసారి మూతపడ్డాయి ఏంటో అసత్య ప్రచారాలు చేస్తే లాభం లేదు అనుకున్నారా ఏంటి లేక కోర్టుకు వెళితే ఆధారాలు సాక్ష్యాలు కావాలి అవి మీ దగ్గర లేవని భయపడుతున్నారా



ఆధారాలు లేకుండానే అవినీతి ఆరోపణలు చేయడం ఎంత

దారుణం బి.ఆర్.ఎస్.అధికారిక పేజీలో మీ కార్యకర్తలు సీతక్క స్కాం చేసింది అని దొంగ నాటకాలాడుతూ పోస్టులు పెడితే అప్పుడు ఖండించలేదు నిజమైన నిఖార్సైన రాజకీయం చేయండి కోర్టు నోటీసులు పంపితే నీకు ఏమైంది మీ కేస్ఆర్కు ఏమైంది జ్యోతమ్మ అంత మాత్రం దానికే ఓ పిసికేసుకుంటున్నావ్ కేసీఆర్ కి నోటీసులు పంపించడం ఖండిస్తున్నాం అని నిజంగా మీకు దమ్ముంటే సీతక్కకీ అడ్వకేట్ పంపిన నోటీసులకు బదులివ్వండి
చట్టరీత్య కోర్టులో తేల్చుకుందాం అవినీతి ఆరోపణలు చేసిన ప్రతి ఒక్కరిపై ఖచ్చితంగా పరువునష్టం దావా వేస్తాం
నిజ నిజాలు తెలియకుండా ఏది పడితే అది మాట్లాడి సీతక్కకి వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే ఊరుకునేది లేదు
ఎవరో సన్యాసులు బి.ఆర్.ఎస్.పార్టీ అధికారిక పేజీలో పెడితే బాధ్యుడు అధ్యక్షుడు వాటిని తొలగించమని ఆదేశాలు జారీ చేయాలి కదా అధికారిక పేజీ బాధ్యుడు కేసీఆర్ కాబట్టి అతనికి నోటీసులు పంపించాం అనే సోయి కూడా లేదా జ్యోతమ్మ నీకు దమ్ముంటే ఇప్పుడు జవాబివ్వండి కోర్టులో తేల్చుకుందాం ఏది పడితే అది నోటికి వచ్చినట్లు వాగడం కాదు అంటే కోర్టు అంటే ఇకనైనా సీతక్కని బద్నాం చేస్తే దొర దగ్గర మంచి మార్కులు పడతాయని నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదు

## వడ్లకొనుగోలు కేంద్రాల ను ప్రారంభించినమార్కెట్ కమిటీ చైర్మన్ రాధా లక్ష్మారెడ్డి,మండలం అధ్యక్షులు,గణేష్ కుమార్



**నమస్తే భరత్,రిపోర్టర్ లక్ష్మణ్,17/4/2026/నారాయణపేట**
జిల్లామక్తల్ నియోజకవర్గం లోని రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ డాక్టర్ వాకిటి శ్రీహరి గారి ఆదేశాల మేరకు మక్తల్ మండలంలోని మంతన్ గౌడ్, కాట్రేవుపల్లి, గుడిగండ్ల, జక్లేర్, కాచువార్, గొల్లపల్లి, గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మక్తల్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధా లక్ష్మారెడ్డి వైస్ చైర్మన్ మండల అధ్యక్షులు బి గణేష్ కుమార్ , అగ్రికల్చర్ ఏవో మిథున్ చక్రవర్తి ఎమ్మార్వో సతీష్ కుమార్ , మాజీ ఎంపీపీ సీనియర్ నాయకులు బి చంద్రకాంత్ గౌడ్ కృష్ణయ్య గౌడ్ ఆయా గ్రామ సర్పంచులు ఉప సర్పంచులు,వార్డ్ మెంబర్లు, ఏపీఎం నరేష్ , ప్రారంభించారులి లిఇట్టి కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు మరియు గ్రామ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కొందుర్గులో సంబురంగా ముగిసిన పీఎం సంసద్ ఖేల్ మహోత్సవ్

**- క్రీడాకారులకు బహుమతుల ప్రధానం చేసిన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**
**- క్రీడాకారులలో స్ఫూర్తిని నింపిన కందూరి మనోహర్ రెడ్డి**





**నమస్తే భారత్ షాద్ నగర్ ఏప్రిల్ 17:**
కొందుర్గు మండల కేంద్రంలో చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, ఎదిర రాజు ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా అట్టహాసంగా కొనసాగిన ప్రధానమంత్రి పాలమూరు పార్లమెంట్ మండల స్థాయి క్రీడా ఉత్సవాలు నిన్న ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కొందుర్గు మండల స్థాయి క్రికెట్లో విన్నర్స్ కొందుర్గు, రన్నర్స్ శ్రీరంగాపూర్. చౌదరిగూడ మండల స్థాయిలో విన్నర్స్ రావిర్యాల, రన్నర్స్ కాస్లాబాద్ తండ క్రీడాకారులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, క్రీడలు ఆనందము, ఆరోగ్యముతోపాటు శారీరక దృఢత్వం, మానసిక బలాన్ని చేకూరుస్తాయని, ప్రధానమంత్రి దృఢమైన యువతను దేశానికి అందించాలనే సంకల్పంతో క్రీడలను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. పాలమూరు ఎంపీ డీకే అరుణ ప్రోత్సాహంతో నియోజకవర్గస్థాయిలో వందలాది మంది క్రీడాకారులు క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, కోకో వంటి క్రీడలలో పాల్గొనడం ఆనందదాయకం అన్నారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కందూరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, పిల్లలు తల్లిదండ్రులు కన్న కలల్ని నిజం చేయడానికి కృషి చేయాలని, ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు విజయభాస్కర్, షాద్ నగర్ కోఆర్డినేటర్ వంశీకృష్ణ, సీనియర్ నాయకులు కొమరబండ శ్రీశైలం, ఈసరి సత్యనారాయణ, శ్యాంసుందర్ రెడ్డి, కుడుముల బాలరాజ్, కార్తీక్, చందు, కాటంరాజు గౌడ్, మల్లేష్, గోపాల్, ఎర్ర రవి, రఘునాథ్ రెడ్డి, సందీప్, క్రీడాకారులు రమేష్, గిరితేజ, వినోద్, విజయ్, శివ, మల్లికార్జున్ రెడ్డి, మోహన్, నరసింహ, మధుకర్ రెడ్డి, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## గో సంరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- నవదుర్గ కంపెనీ మేనేజర్ బోలా రామ్**
**- నవదుర్గ కంపెనీ యజమాన్యం ప్రతి అమావాస్యకు గో సంరక్షణకు ఒక ట్రాక్టర్ వరిగడ్డి కట్టలు అందజేత**
**- ట్రాక్టర్ గడ్డి కట్టలు విలువ 13500 వేల రూపాయలు**



**నమస్తే భారత్ షాద్ నగర్ ఏప్రిల్ 17:**
గో సంరక్షణకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని, గోవులను పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని నవదుర్గ కంపెనీ మేనేజర్ బోలా రామ్, అన్నారు. చౌడమ్మగుట్ట శ్రీకృష్ణ గోశాలకు ట్రాక్టర్ లోడ్ గడ్డి కట్టలు దానం చేశారు. గోవుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వాటి ఆకలి తీర్చేందుకు పశుగ్రాసం అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పశువులకు గడ్డి దానం చేసిన బోలా రామ్ కు దేవాలయం కమిటీ వారికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, .మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య తదిరులున్నారు.

# “నిబంధనలు పాటించు... జీవితం కాపాడు...”

**గమ్యం చేరడం కాదు... సురక్షితంగా చేరడమే నిజమైన విజయము**
**ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే కుటుంబం ఆనందంగా ఉంటుంది**
**వేగం తగ్గించు -- జీవితం పెంచు**
**నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్ .:**







ప్రమాదాల నివారణ లక్ష్యంగా భద్రాచలం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన “అర్రివ్ అలైవ్ ” అవగాహన కార్యక్రమం ప్రజల్లో విశేష స్పందన పొందింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం, “గమ్యం చేరడం ముఖ్యమే కానీ సురక్షితంగా చేరడం అత్యవసరం” అనే సందేశాన్ని బలంగా చాటి చెప్పింది. ఏప్రిల్ 13 నుండి 18 వరకు నిర్వహించిన ఈ ప్రత్యేక డ్రైవ్‌లో ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేస్తూ, హెల్మెట్ వాడకం, సీట్ బెల్ట్ అవసరం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి, టౌన్ ఎస్ఐ బెవర రామకృష్ణ, టౌన్ ఎస్ఐ శ్యామ్ ప్రసాద్ చురుకుగా పాల్గొని ప్రజలకు ప్రత్యక్షంగా సూచనలు అందించారు. అలాగే భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ, డాక్టర్ గోపాల్ కృష్ణ ప్రమాదాల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను వివరించి, ప్రాణాల విలువను గుర్తు చేశారు.
భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ దొర మాట్లాడుతూ, “ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే మన గ్రామం, మన పట్టణం సురక్షితంగా ఉంటుంది” అని పేర్కొన్నారు.
ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజల్లో మార్పు తీసుకురావడమే కాకుండా, అనేక మందికి కొత్త ఆలోచనలను కలిగించింది. పాల్గొన్న ప్రజలు ఈ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, పోలీస్ శాఖకు అభినందనలు తెలియజేశారు.
“అర్రివ్ అలైవ్ ” అనే ఈ సందేశం కేవలం ఒక క్యాంపెయిన్ మాత్రమే కాదు, ప్రతి ఒక్కరి జీవితాన్ని కాపాడే ఒక బాధ్యతగా మారాలని నిర్వాహకులు ఆశిస్తున్నారు.

## మేడారం కేంద్రంగా పార్లమెంట్ నియోజకవర్గం ఏర్పాటు చేయాలి శ్రీ సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన సురేందర్

**కేంద్ర ప్రభుత్వం ప్రజల అబివృద్ధి కోరకు ఏర్పాటు చేస్తున్న డెలిమిటేషన్ లో భాగంగా మేడారం కేంద్రంగా పార్లమెంట్ నియోజకవర్గం గా గుర్తించాలి**



**ములుగు జిల్లా(ప్రతినిధి)నమస్తే భారత్**
లోక్ సభకు నియోజకవర్గంకీ కావలసిన వసతులు భౌగోళిక ప్రాంతం వనరులు అన్ని విధాలుగా ఉన్నవి కనుక కేంద్ర ప్రభుత్వం మేడారం ప్రాంతంలోనీ లోక్ సభ పార్లమెంట్ నియోజకవర్గం గా గుర్తించాలి అని శ్రీ సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన సురేందర్ కోరడం జరుగుతుంది ఈ ప్రాంతంలో సర్వే నిర్వహణ చేయడం జరిగింది ప్రజల అభిప్రాయ సేకరణ తీసుకోవడం జరిగింది అన్నారు మేడారం ప్రాంతం కేంద్రంగా పార్లమెంట్ నియోజకవర్గం కోసం ప్రజా పోరాటం కొనసాగుతుంది అన్నారు ఏప్రిల్ 24న మేడారం లో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది అన్నారు మహదేవ్పూర్ ప్రాంతం ఏటూర్ నాగారం పినపాక చర్ల ప్రాంతం గుండాల ప్రాంతం ను కలుపుకొని మేడారం పార్లమెంట్ నియోజకవర్గం ఏర్పాటు చేయాలి అన్నారు ఈ సమావేశంలో డాశ్రీశ్రీ సంతోష్ కుమార్ ఆలం శ్రీనివాస్ సాగర్ బాబురావు మొదలగు నాయకులు పాల్గొన్నారు

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# గుగులోత్ హరి సింగ్ ప్రార్థవ దేహాన్ని పూలమాల వేసి నివాళులు అర్పించినా

**మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్**



**నమస్తే భారత్ :-మరిపెడ**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, వెంకటియ్య తండా కి చెందిన.. గుగులోత్ హరి సింగ్ నాయక్ అనారోగ్యంతో మృతి చెందడంతో వారి ప్రార్థవ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించిన.మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు వారి వెంట.లాల్ సింగ్, రెడ్డి, దేవిసింగ్, బీమా, మురళీ, భద్రు నాయక్, రామ్ సింగ్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఎఫ్ఐ విద్యార్థి సియా గులేరియాను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి.

**ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతిబసు.**




**నమస్తే భారత్ :-మహబూబాబాద్**
ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ధర్నా నిర్వహించడం జరిగింది.19 ఏళ్ల అతి చిన్న వయసులో స్వాతంత్రం -ప్రజాస్వామ్యం- సోషలిజం లక్ష్యాలతో సమాజంలో ఉన్నటువంటి అసమానతల కోసం పోరాడుతున్న సియా గులేరియా ని చంపడం దుర్మార్గమైన చర్య.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు గుండ్ల రాకేశ్, జిల్లా నాయకులు వంశీ, వరుణ్ తేజ్,కిరణ్ విద్యార్థినిలు సంధ్య,రేష్మ,.జాస్మిన్,మానస,మౌనిక, నర్మద తదితరులు పాల్గొన్నారు..

# రాజకీయ దురుద్దేశంతోనే 'సెస్' స్వాధీనం.. ప్రైవేటీకరణ కోసమే ప్రభుత్వం కుట్రలు..!



**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 17 :** వందలాదిమంది పోలీసు పహారా మధ్య, విధివిధానలు పాటించకుండా ఎన్పీడీసీఎల్ " సెస్ " సంస్థను స్వాధీనం చేసుకోవడం అక్రమమని, లాభాల్లో ఉన్న సంస్థను రూ.30 వేల కోట్ల నష్టాలున్న ఎన్పీడీసీఎల్‌లో విలీనం చేయడం దారుణమని సిరిసిల్ల సహకారం విద్యుత్ సరఫరా సంస్థ (సెస్) చైర్మన్ చిక్కాల రామారావు ఆరోపించారు. శుక్రవారం సెస్ సంస్థలోని తన చాంబర్‌లో డైరెక్టర్లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. సెస్ సంస్థను కుట్రపూరితంగా స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్న ఎన్పీడీసీఎల్ హస్తగతం చేసుకున్న పరిస్థితులను వివరించారు.

ఏప్రిల్1 వ తేదీన పోలీసు బలగాలు స్థానిక పోలీసుల సహకారంతో సెస్ సంస్థను చుట్టుముట్టి స్వాధీనం చేసుకున్నారని, తాము వివరణ కోరితే పైనుండి ఆదేశాలు ఉన్నాయని సీఎండి స్పష్టం చేశారని సిరిసిల్ల సహకారం విద్యుత్ సరఫరా సంస్థ (సెస్) చైర్మన్ చిక్కాల రామారావు వెల్లడించారు. అలాగే సంస్థలోని సీసీ కెమెరాలు తొలగించారని, మరునాడు రహస్యంగా 6,7 నెంబర్ల జీవోలను తీశారని, వాటిని తమకు ఇవ్వలేదని.. తాము నెట్ లో డౌన్లోడ్ చేసుకున్నామని ఆయన తెలిపారు. 3.10 లక్షల మంది వినియోగదారులు, 3.51 లక్షల విద్యుత్ కనెక్షన్లతో కొనసాగుతున్న సంస్థపై అవినీతి మరక అంటిస్తూ.. కొంతమంది ఫిర్యాదుతో సంస్థను స్వాధీనం చేసుకోవడం సరైంది కాదని ఆయన మండిపడ్డారు. ఇది రాజకీయ దురుద్దేశంగా తాము భావిస్తున్నట్టు చైర్మన్ వెల్లడించారు. సెస్ సంస్థను స్వాధీనం చేసుకునేందుకు ఏడాదికాలంగా కుట్రలు జరుగుతున్నాయని, ప్రభుత్వ పెద్దలు పరోక్షంగా హెచ్చరికలు కూడా చేశారని సిరిసిల్ల సహకారం విద్యుత్ సరఫరా సంస్థ (సెస్) చైర్మన్ చిక్కాల రామారావు అన్నారు.

కృష్ణయ్య కమిషన్ క్లీన్ చీట్

సెస్ సంస్థలో 2007 నుండి 2010 వరకు జరిగిన కార్యక్రమాలపై విజిలెన్స్ విచారణ జరిపిందని, పాలకవర్గం దుర్వినియోగం చేశారని ఆరోపణలపై 51 ఎంక్వయిరీలు కూడా జరిగాయని సిరిసిల్ల సహకారం విద్యుత్ సరఫరా సంస్థ (సెస్) చైర్మన్ చిక్కాల రామారావు తెలిపారు. దీనిపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా జాయింట్ కలెక్టర్, సెస్ పర్సన్ ఇన్‌ఛార్జ్ అరుణ్ కుమార్ 2012లో విచారణకు ఆదేశించగా.. కృష్ణయ్య కమిషన్ 2013లో జేసీకి నివేదిక సమర్పించింది. అందులో పాలకవర్గం ఎలాంటి దుర్వినియోగానికి పాల్పడలేదని స్పష్టం చేసిందని ఆయన తెలిపారు. 2010 అక్టోబర్ 26 తర్వాత తాను పదవి నుంచి దిగిపోయానని తర్వాత అల్లాడి రమేష్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించగా కృష్ణయ్య రిపోర్టును 16 సంవత్సరాల పాటు దాచి పెట్టారని రామారావు వెల్లడించారు. ఈ విజిలెన్స్ రిపోర్టును ఎందుకు బహిర్గతం చేయలేదని ఆయన ప్రశ్నించారు.

కృష్ణయ్య రిపోర్టు బైలా నిబంధనలు, ఎన్పీడీసీఎల్ గైడ్‌లైన్స్ ప్రకారం పారదర్శక పాలన సాగించినట్లు రిపోర్టు స్పష్టం చేసిందని రామారావు అన్నారు. అయితే రూ.3,08,97,306 వర్క్ ఆర్డర్లను సంస్థ పూర్తి చేయలేదని, దీనిపై 13 మంది ఉద్యోగులు బాధ్యులు అని చెప్పకుండా కేవలం పాలకవర్గంపై అభియోగాలు మోపి.. కుట్రపూరితంగా అవినీతి జరిగిందని సాకు చెబుతున్నారని ఆయన ఆరోపించారు. సెస్ సభ్యుల రూ.7 కోట్ల వాటా ధనం, రూ.400 కోట్ల ఆస్తులతో కూడిన సెస్ సంస్థ సంపన్నంగా ఉందని రామారావు స్పష్టం చేశారు.

# రహదారి ప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యం అవసరం

**- ప్రజలు నిత్యం సైబర్, రహదారి ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి -- ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి**

**- రహదారుల ప్రమాదాల నివారణకు అవగాహన కీలకం -- కలెక్టర్ అంకిత్**








**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న రహదారుల భద్రత వారోత్సవాలలో "అరైవ్ అ లైవ్" కార్యక్రమం కింద శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మరియు జిల్లాలో చోటుచేసుకున్న రహదారి ప్రమాదాలు, వాటి కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. గుడ్ సమారిటన్ విధానం, త్వరలో అమలులోకి రానున్న పీఎం అర్హత్ పథకం గురించి కూడా వివరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు నిత్యం సైబర్ మోసాలు మరియు రహదారి ప్రమాదాలపై అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంట్లో ఉన్నప్పుడు సైబర్ మోసాలపై, బయటకు వెళ్లినప్పుడు రహదారి ప్రమాదాలపై జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. సైబర్ మోసాల్లో డబ్బులు కోల్పోతే తిరిగి సంపాదించుకోవచ్చుగానీ, రహదారి ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతే కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని అన్నారు. గత ఏడాది జిల్లాలో 248 మంది రహదారి ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ ఉపయోగించకపోవడం వంటి కారణాలు ప్రమాదాలకు ప్రధాన కారణాలని చెప్పారు. గ్రామస్థాయి లో గ్రామసభల ద్వారా రహదారి భద్రతపై తీర్మానాలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం గ్రీన్ ఫీల్డ్ హైవేలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు వంటి చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా రహదారి భద్రతను పాటించాలని పిలుపునిచ్చారు. ఈ ఏడాది ప్రమాదాలను తగ్గించే దిశగా కృషి చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ "రహదారి ప్రమాదాల నివారణకు అవగాహన అత్యంత ముఖ్యమైనది. 'అరైవ్ అ లైవ్' కార్యక్రమం ద్వారా జిల్లాలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. ముఖ్యంగా విద్యార్థులు, యువత ముందుకు వచ్చి సమాజంలో రహదారి భద్రతపై చైతన్యం కల్పించాలి.జిల్లాలో కేటీపీఎస్, బీటీపీఎస్, సింగరేణి వంటి పరిశ్రమల కారణంగా భారీ వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో ప్రమాదాల అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే 38 బ్లాక్ స్పాట్లను గుర్తించి, అక్కడ ప్రత్యేక చర్యలు చేపడుతున్నాము. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు తక్షణ వైద్యసహాయం అందేలా అంబులెన్స్ సేవలను బలోపేతం చేస్తున్నాము. అలాగే సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ట్రాఫిక్ నియంత్రణను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నాము. ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, వేగ పరిమితులు పాటించడం వంటి అంశాలను ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలి. రహదారి భద్రతను ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా తమ బాధ్యతగా భావించి సహకరించాలి." జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ... రహదారి ప్రమాదాల నివారణలో పోలీస్ శాఖతో పాటు మున్సిపల్, వైద్య, రవాణా తదితర శాఖల సమన్వయం కీలకమని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రతి రోజు సుమారు 500 మందికి పైగా రహదారి ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ వినియోగించకపోవడం, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం వంటి కారణాలతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రజలు తమ హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించి రహదారి భద్రతకు సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం రహదారి భద్రతపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే కొంతమందికి డ్రైవింగ్ లైసెన్సులు అందించారు. పూసుకుంట గిరిజన కొండరెడ్డి సమాజానికి చెందిన వారికి హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి, మార్కెట్ కమిటీ చైర్మన్, పాల్వంచ డిఎస్పి సతీష్, తాసిల్దార్ రామ్ నరేష్ ఎంపీడీవో రవీందర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు, పోలీస్ శాఖ అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మేడారం ప్రధాన పూజారి దందాలు అక్రమ వసూళ్లపై విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలి.

**- భూ నిర్వాసితులకు మరియు మేడారం గ్రామపంచాయతీ అభివృద్ధికి నిధులు సమకూరే విధంగా సహకరించాలని జిల్లా అధికార యంత్రాంగానికి విజ్ఞప్తి**

**- మల్యాల మనోహర్**

**- ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి**




**ములుగు జిల్లా(ప్రతినిధి)నమస్తే భారత్**

ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రధాన పూజారి పేరుతో చేసే అరాచకాలకు హద్దు అదుపు లేకుండా సమ్మక్క తల్లి పేరు ప్రతిష్టలకే భంగం కలిగించేలా ప్రవర్తిస్తున్న సిద్దబోయిన జగ్గారావును ప్రధాన పూజారి పదాల నుండి తొలగించాలి

మేడారం ప్రధాన పూజారి సిద్ధబోయిన జగ్గారావు మరియు అతని అనుచరుడు గిరిజనేతరుడైన ముదురుకోల సదానందం అనే వ్యక్తులు స్థానిక గిరిజనుడైన మల్లెల లింగరాజు భూమి కబ్జాకు ప్రయత్నిస్తూ తన అనుచరులతో బెదిరింపులకు గురి చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని డిసెంబర్ 8 2025లో ములుగు జిల్లా ఎస్పీ ఆఫీసులో మరియు డిఎస్పీ ఆఫీసులో కంప్లైంట్ ఇవ్వటం జరిగింది తన అనుచరుడైన ముద్రకొల సదానందం మాకు సంబంధించిన భూమిని అక్రమంగా రెంటుకి ఇచ్చి అడ్డుకోబోయిన మాపై స్థానికులతో దాడి చేయించడానికి బెదిరింపులకు గురి చేయడం జరిగిందని ములుగు జిల్లా ఎస్పీ ఆఫీసులో మరియు డిఎస్పీ ఆఫీసులో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది కంప్లైంట్ ఇచ్చి 4 నెలలు గడిచినా కానీ ఇంతవరకు నిందితులపై ఇలాంటి చర్యలు తీసుకోలేదు స్థానిక ఎమ్మెల్యే మంత్రివర్యులు స్పందించి బాధితులకి న్యాయం చేయాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పిలుపునివ్వడం జరిగింది ఇప్పటివరకు పేదలకు న్యాయం చేయాల్సిన జిల్లా యంత్రాంగం పోలీసులు మంత్రివర్యులు చర్యలు తీసుకుపోవడానికి కారణం ఏమిటి మంత్రి అండదండలతోనే మేడారంలో ఇన్ని దందాలు చేస్తున్నారా అనే కోణంలో ప్రజలు అనుమానం వ్యక్తపరుస్తున్నారు గ్రామపంచాయతీకి ప్రభుత్వానికి ఆదాయం రాకుండా టెండర్ల నిర్వహణ ఒకే వ్యక్తి చేతిలో ఉండడానికి గల కారణం ఎవరు 250 కోట్ల అభివృద్ధి పనులలో రోడ్డు వెడల్పుల్లో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వకుండా అధికారులకు మంత్రులకు చెడు పేరు తెచ్చే విధంగా రైతుల పేర్లు బయట పెట్టకుండా ఉన్న ప్రధాన పూజారి తరతరాలుగా వస్తున్న వనం దేవారను అవమానించి వనంగుట్ట నుంచి రావాల్సిన వనం ను చరిత్రను సాంప్రదాయాన్ని విస్మరించి వేరే గుట్ట నుంచి తీసుకురావడం మేడారంలో కొన్ని ఇల్లు బఫర్ జోన్ లో ఉన్నాయి వాటిని తీసివేయాలని నోటీసులు ఇవ్వడం వారి అభివృద్ధిని ఓర్వలేని ఓ పెద్దమనిషి చేసిన పని అని స్థానికులు అనుకోవడం 30 ఎకరాల ఫారెస్ట్ భూమిని ఆక్రమించిన జిల్లా అటవీ శాఖ అధికారి స్పందించకపోవడం కోర్టు ఆర్డర్ ను సైతం లెక్క చేయకపోవడం పూజారులు వారి వంశపారంపర్య ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ను పరిశీలించిన తర్వాతనే వారికి హుండీలో వాటా వన్ బై థర్డ్ పంచాలని కోర్టు ఆర్డర్ ఆర్డర్ ను ధిక్కరించడం స్థానిక గిరిజన పూజారుల ఆడబిడ్డలు కొబ్బరికాయలు అమ్ముకోవాలన్న పూజార్ల సంఘానికి ఒకరికి 5000 చొప్పున వసూలు చేయడం ఇన్ని దందాలు జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవట్లేదు జిల్లాస్థాయి ప్రజాప్రతినిధులు ఎవరో అతని వెనుక ఉండి నడిపిస్తున్నారని కోణంలో స్థానికుల ఊహాగానాలు గిరిజనుల మధ్య ఇన్ని దారుణాలు జరుగుతున్న పేదలను రక్షించాల్సిన జిల్లా యంత్రాంగం కొంతమంది నియంత నిందితులను కాపాడడానికి కారణం ఎవరు? గ్రామపంచాయతీకి ప్రభుత్వానికి టెండర్ల ద్వారా రావలసిన ఆదాయాన్ని శానిటైజేషన్ అభివృద్ధి పనులకు ఉపయోగించే విధంగా టెండర్ల నిర్వహించాలని జిల్లా యంత్రాంగాన్ని ప్రజాప్రతినిధులను కోరుకుంటున్నాం అతని అరాచకాలపై త్వరగా విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం

# రికార్డుల ప్రక్షాళనే ధ్యేయం

**(న్యూస్9), శ్రీకాకుళం: ఏప్రిల్ 17:**
భూ రికార్డుల నమోదులో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ, రైతులకు అక్షర దోషం లేని పట్టాదారు పాసు పుస్తకాలను అందించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ క్షేత్రస్థాయిలో 'ఆపరేషన్ వెరిఫికేషన్' చేపట్టారు. శుక్రవారం ఎల్.ఎన్ పేట మండలం సిద్ధాంతం గ్రామంలో పర్యటించిన ఆయన, రికార్డుల సవరణ ప్రక్రియను అంగుళం అంగుళం పరిశీలించారు. గ్రామంలోని మొత్తం 405 ఖాతాల స్థితిగతులపై కలెక్టర్ ఆరా తీశారు. మార్చి నెలలో జరిగిన వెరిఫికేషన్ డేటాను గత రెండు రోజుల తాజా సర్వేతో పోల్చి విశ్లేషించారు. గతంలో 359 ఖాతాల్లో డేటా తప్పుగా ఉన్నట్లు గుర్తించగా, వాటిని ప్రస్తుతం పూర్తిగా సరిచేశామని సిబ్బంది వివరించారు. మొత్తం ఖాతాల్లో 271 ఖాతాలు ముద్రణకు సిద్ధంగా ఉన్నట్లు గుర్తించారు. సంక్లిష్టంగా ఉన్న మరో 26 ఖాతాలను ఆర్డీవో స్థాయి వెరిఫికేషన్ కోసం పంపినట్లు సిబ్బంది పేర్కొన్నారు. చనిపోయిన వారి పేరిట ఉన్న రికార్డులను కూడా సరి చేసినట్లు చెప్పగా, మిగిలిన ఖాతాల్లో ఫోన్ నంబర్లు, చిన్న చిన్న అక్షర దోషాలను గుర్తించి, వెంటనే సరిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

**రైతులతో ముఖాముఖి.. ఫిర్యాదుల పరిష్కారం:**
సిద్ధాంతం గ్రామంలో రైతుల ఖాతాలను రాండమ్‌గా తనిఖీ చేసి, సిబ్బంది మీ ఇంటికి వచ్చారా? వివరాలు సరిచూశారా?.. అంటూ కలెక్టర్ నేరుగా గ్రామస్తులను ప్రశ్నించారు. దీనిపై గ్రామస్తులు స్పందిస్తూ వీఆర్వో, సర్వేయర్లు తమ సమస్యలను పరిష్కరించారని సానుకూలంగా సమాధానమిచ్చారు.





గ్రామంలోని రైతు బాలిహరి ఖాతాను పరిశీలించి అందులో

వివరాలను స్వయంగా చదివి వినిపించారు. రైతు తన వివరాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే సమయంలో సిద్ధాంతం గ్రామంలోని '22-ఏ'లో ఉన్న గ్రామకంఠం సమస్యను రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఆయన, ప్రస్తుత సర్వే ద్వారా గ్రామకంఠాన్ని 22-ఏ నుంచి తొలగించినట్లు స్పష్టం చేస్తూ రైతులకు తీపి కబురు అందించారు.

**15 కిలోమీటర్ల దూరంలోని.. రైతు సోమేశ్వరరావు ఇంటికి..**
సిద్ధాంతం గ్రామంలో పర్యటిస్తున్న సమయంలో, అదే గ్రామంలో భూమి ఉన్న సరుబుజ్జిలి మండలం పర్వతాల పేటకు చెందిన రైతు అరసవిల్లి సోమేశ్వరరావు ఖాతా వివరాలను కలెక్టర్ పరిశీలించారు. కేవలం ఫోన్ కాల్‌తో సరిపెట్టకుండా, అక్కడి నుంచి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న పర్వతాల పేటకు కలెక్టర్ స్వయంగా చేరుకున్నారు. సోమేశ్వరరావు ఇంటి వద్ద కూర్చుని, ఆయన వివరాలన్నీ చదివి వినిపించారు. ఖాతాలో ఉన్న ప్రతి అక్షరాన్ని సరిపోల్చుకుని రైతు సంతృప్తి వ్యక్తం చేసే వరకు అక్కడే ఉండి సమాచారం రాబట్టారు. ఈ పర్యటనలో ఎస్ డి సీ ఎస్వీ లక్ష్మణమూర్తి, స్థానిక తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ, రీ సర్వే సిబ్బంది, రెవెన్యూ, గ్రామ సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# డంపింగ్ యార్డును రద్దు చేసేంత వరకు వెనక్కి తగ్గేదే లేదు : ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి హెచ్చరిక

హైదరాబాద్ : హుజురాబాద్ నియోజకవర్గం సిరసపల్లిలో డంపింగ్ యార్డు రద్దు చేయ కపోతే జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్య క్రమాలు చేపడుతామని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో శు క్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి కరీం నగర్ ,ఉమ్మడి వరంగల్ జిల్లాలకు చెందిన చెత్త ను తమ నియోజకవర్గంలో ఏర్పాటుకు యతి ్నంచాడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. గత 25 రోజులుగా పార్టీలకు అతీతంగా అంబేద్కర్ చౌరస్తాలో నిరసనలు కొనసాగుతున్నాయని, ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే ఈనెల 22 నుంచి పాదయాత్రలు చేపడు తామని వెల్లడించారు. అదానికి ఇస్తున్న డంపింగ్ యార్డును వ్యతిరేకించినందుకు సీబీ సీఐడీ కేసులో విచారణ అంటూ బెదిరించారని పేర్కొన్నారు. తనను ఎవరూ ఎన్ని బెదిరింపులు చేసినా భయపడను కాక భయపడనని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడే బదులు రేవంత్ రెడ్డి నియోజకవర్గం అయిన కొడంగల్‌లో డంపింగ్ యార్డును




పెట్టుకోవాలని సూచించారు. కొడంగల్ లో పెడుతున్న పరిశ్రమలు హుజురాబాద్ నియో జకవర్గంలో పెట్టాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ వల్ల స్థానిక రైతులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతారని తెలిపారు. భూ ముల ధరలు తగ్గుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చే ఆదివారం డంపింగ్ యార్డు పెట్టే ప్రాంతంలో మల్లన్న దేవాలయం ఉందని, దానిని తొలగించే ప్రయత్నాన్ని అడ్డుకొని తీరుతామని అన్నారు. జిల్లాకు చెందిన మంత్రి పొన్నం, కేంద్రంలో ఉన్న బండి సంజయ్‌కు , ఎంపీ ఈటల రాజేందర్‌కు బాధ్యత లేదా అంటూ ప్రశ్నించారు.

## పీజీ వైద్య విద్యార్థి అనుమానాస్పద మృతి.. సమగ్ర విచారణ జరపాలని మాజీ మంత్రి డిమాండ్

మహబూబ్ నగర్ : జడ్చర్ల మండలం పలు గుగడ్డ తండాకు చెందిన పీజీ వైద్య విద్యా ర్థిసురేష్ మృతి పట్ల మాజీ మంత్రి లక్ష్మారెడ్డి తీవ్రవిచారం వ్యక్తం చేశారు. పలుగుగడ్డ తండాలో సురేష్ పార్థివ దేహానికి పూలమాల వేసి మాజీ మంత్రి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. ఎంతో కష్టపడి చదివి ఉస్మానియాలో పీజీ సీటు సాధించిన సురేష్ అనుమా నాస్ప దంగా మృతి చెందడం బాధాకరం అన్నారు. పేద గిరిజన విద్యార్థి చనిపోతే మెడికల్ కాలేజ్ సిబ్బంది,ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి ఈ ఘటన నిదర్శనమని మండిపడ్డారు. సురేష్ మృతిపై



సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సురేష్‌కు ఎస్వీఎస్ కాలేజ్ లో ఎంబీబీఎస్ సీటు వచ్చిన సందర్భంలో అభినందించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు.

# నందికొండలో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య దిష్టిబొమ్మ దహనం

నందికొండ : బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య లోక్ సభలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై నిరసనగా నల్లగొండ జిల్లా నందికొండ హిల్ కాలనీలోని నాగార్జునసాగర్ -హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్-పాక్ విభజనతో పోలుస్తూ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర దుమారం లేపాయి. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడిన ఆయనపై నిరసనలు వెల్లువెత్తాయి. తెలంగాణ సమాచారంతెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్ తో పోల్చడం ద్వారా తెలంగాణ రాష్ట్ర ఉనికిని, అమరవీరుల త్యాగాలను అవమానించారని, వేలమంది బలిదానాలతో సిద్ధించిన తెలంగాణ రాష్ట్రాన్ని అగౌరవపరిచేలా మాట్లాడటం తేజస్వి సూర్య అజ్ఞానానికి నిదర్శనమని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. ఆయన వెంటనే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ కౌన్సిలర్ హీరేకర్ రమేష్ జి, నందికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ముఖ్య సలహాదారుడు ఆదాసు విక్రం,1వ వార్డు ఇంచార్జ్ పమ్మి జనార్ధన్ రెడ్డి, 2 వ వార్డు ఇంచార్జ్ మహమ్మద్ గని, 4వ వార్డు ఇంచార్జ్ విజయ్,6 వా వార్డ్ ఇంచార్జ్ చంద్రమౌళి నాయక్, 10 వ వార్డ్ ఇంచార్జ్ కోడా విజయ్, అర్జున్ నాయక్, లక్ష్మణ్ నాయక్, శేఖరా చారి, మన్సూర్, రవి, నజీర్, భూయాకర్ శివ, పిట్ట సైదులు , దార రవి, తదితరులు పాల్గొన్నారు.



## ఏసీబీ వలలో బిచ్చుంద ఎక్సైజ్ సీఐ..రూ.2లక్షలు లంచం తీసుకుంటూ పట్టివేత



నిజామాబాద్ : కామారెడ్డి జిల్లా బిచ్కుంద ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ ఇంటిపై ఏసీబీ అధి కారులు దాడులు చేశారు. బిచ్కుందలోని అద్దె ఇంట్లో ఉంటున్న సీఐ బాధితుడి నుంచి రూ.2 లక్షలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కల్లు దుకాణం మరో గ్రామానికి తరలింపునకు అనుమతులు, కేసులు నమోదు చేయవద్దని కోరగా ప్రతిఫ లంగా ఎక్సైజ్ సీఐ దీను సత్యనారాయణ లం చం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో సీఐ ఇం టిపై దాడి చేసి పట్టుకు న్నారు. అదేవిధంగా అతని వద్ద అదనంగా లభించిన రూ.45, 67 0లను స్వాధీనం చేసుకు న్నట్లు ఏసీబీ అధి కారులు వివరించారు. సీఐపై కేసు నమోదు చేసి నాంపల్లి కోర్టులో వెల్లడించారు.

## రుణమాఫీపై నిలదీసినందుకు రైతులపై అక్రమ కేసులు : మాజీ మంత్రి వేముల ఆగ్రహం



నిజామాబాద్ : రైతులందరికీ రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్నినిలదీసినందుకు నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి బీఆర్ఎస్ నాయకులను, రైతులపై అక్రమ కేసులు పెట్టి రెండేండ్లుగా కోర్టుల చుట్టూ తిప్పుతుండడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకు శత్వానికి నిదర్శనమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని తీవ్రంగా ఖండించారు. బాల్కొండ నియోజకవర్గంలో 52,000 మంది రైతులకు రుణమాఫీ కావాల్సి ఉండగా కేవలం 22,000 మంది రైతులకు రుణమాఫీ చేసి ఇంకా 30,000 మంది రైతులకు రుణమాఫీ కాలేదని అన్నారు. వీటిపై ప్రభుత్వాన్ని నిలదీసినందుకు కేసులు పెట్టి శు క్రవారం ఆర్మూర్ కోర్టులో కేసు హియరింగ్‌కు హాజరైన బీఆర్ఎస్ నాయకులు,రైతులు తమకు న్యాయం చేయాలని, ప్రభుత్వం వెంటనే పూర్తి స్థాయిలో రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేయడం సమంజసమని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి రైతులపై ఉన్న కేసులను ఉపసం హరించుకోవాలని , పూర్తి స్థాయిలో రుణమాఫీ అమలు చేయాలని ,రైతులను ఇబ్బందులకు గురిచేసే విధానాలను నిలిపివేయాలని ప్రభు త్వాన్ని వేముల డిమాండ్ చేశారు.

# హైదరాబాద్ వాహనదారులకు గుడ్ న్యూస్ భారీ ఆర్ఓబీ ప్రారంభం

హైదరాబాద్ :వాహనదారులకు శుభవార్త అందింది. దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న ఓ రోడ్ ఓవర్ బ్రిడ్జి శుక్రవారం అందుబాటులోకి వచ్చింది. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దీన్ని ప్రారంభించారు. నాలుగు లేన్ల వంతెన ఇది. నేరుగా జాతీయ రహదారి- 44, పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్‌వే, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం వైపు ట్రాఫిక్‌ను గణనీయంగా సులభతరం చేస్తుందీ ఆర్ఓబీ. రోజువారీ లక్ష మంది వాహనదారులు, ఇతర ప్రయాణికుల రాకపోకలకు ఇది ఉపశమనం ఇస్తుంది. సికింద్రాబాద్- ఫలక్‌నుమా- శివరా ంపల్లి రైల్వే లైన్‌లోని లెవెల్ క్రాసింగ్ నంబర్ 7పై దీన్ని నిర్మించింది గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్. శాస్త్రిపురం మీదుగా మైలార్‌దేవ్‌పల్లి నుండి ఫలక్‌నుమా ఆర్టీసీ డిపో వరకు గల దూరాన్ని అనుసం ధానించడానికి ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టింది. తాజాగా మంత్రి శ్రీధర్ బాబు దీన్ని ప్రారంభించారు. ఈ ఆర్ఓబీ వల్ల బిబి కా చష్మా, ఫలక్‌నుమా, వట్టేపల్లి, శాస్త్రిపురం, తీగలకుంట, నవాబ్ సాహెబ్ కుంట (శం షాబాద్ వైపు), కాటేదాన్, ఆరంఘర్ వంటి పరిసర ప్రాంతాల ప్రజలకు గణనీయమైన ప్రయోజనం చేకూరుతుంది.

బండ్లగూడ రోడ్డుకు చేరుకోవడానికి నేషనల్ పోలీస్ అకాడమీ, శివరంపల్లి లేదా ఫలక నుమా-చంద్రాయణగుట్ట మార్గం గుండా గతంలో నాలుగు కిలోమీటర్ల అనవసరపు ప్రయాణం ఉండేది. ఇప్పుడు ఈ ఆర్ఓబీతో



వల్ల అయిదు నిమిషాల్లో గమ్యాన్ని చేరుకోవచ్చు. మైలార్‌దేవ్‌పల్లి నుండి వట్టేపల్లి మీదుగా ఫలక్‌నుమా ఆర్టీసీ బస్ డిపోకు వెళ్లే ప్రయాణ సమయం కూడా 30 నిమిషాలు ఆదా అవుతుంది. ఈ ఆర్ఓబీ నిర్మాణ వ్యయం మొత్తం 71 కోట్ల రూపాయలు. దీని మొత్తం పొడవు 490 మీటర్లు. ఇందులో రైల్వే భాగం 37.28 మీటర్లు. వంతెన మొత్తం వెడల్పు 16.60 మీటర్లు. ఇది అత్యాధునిక స్టీల్ గర్డర్‌లతో నిర్మిత మైంది. ఆర్సీసీ ప్రీకాస్ట్ ఎలిమెంట్స్, పీఓటీ- పీటీఈఎఫ్ బేరింగ్, మాడ ్యులర్ ఎక్స్‌పాన్షన్ జాయింట్లు వంటి ఆధునిక ఇంజనీరింగ్ ప్రత్యేకతలతో రూపుదిద్దుకుంది. సమయం ఆదా కావడంతో పాటు ఇంధన వినియోగం, వాహన కాలుష్యం తగ్గుతుంది.

## కాళేశ్వరం ప్రాజెక్ట్ రిపేర్‌పై ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్, ఏప్రిల్ 17 : కాళేశ్వరం ప్రాజెక్ట్ రిపేర్‌పై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యా రేజీల పునరుద్ధరణకు కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జశీశ్రీ. పరిచిత్ మెహ్రా ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసింది. ఇంజినీర్లు, నిపుణులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. మూడు బ్యారేజీల మరమ్మతులకు సమన్వయ కమిటీ ఏర్పాటు చేసింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ రిపేర్ పనులు వేగవంతం చేసేందుకు ప్రభుత్వం ఆదే శాలు జారీ చేసింది. మాన్సూన్‌కు ముందే జియో టెక్నికల్ పరిశీలనలు పూర్తి చేయాలని తెలం గాణ సర్కార్ సూచించింది. మే 30వ తేదీలోగా పరిశీలనలు పూర్తిచేయాలని డెడ్‌లైన్ విధించింది. రోజువారీ పురోగతి నివేదికలు



సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రతిరోజూ సాయంత్రం 5 గంటలకు రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించింది. సీడబ్ల్యూసీ ఎన్డీఎస్ఏ అనుమతులతో పనులు, డిజైనింగ్ పునరుద్ధరణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించింది. రోజువారీ యాక్షన్ ప్లాన్‌తో పనులు చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం సంబంధిత అధికారులను ఆదేశించింది.

# భానుడి భగభగల వేళ బిగ్ రిలీఫ్, 4 రోజులు ఇక వర్షాలే ఈ జిల్లాలకు తాజా అలర్ట్

హైదరాబాద్ :భానుడి భగభగలతో తెలుగు రాష్ట్రాల ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉదయం నుంచే ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరుగు తున్నాయి. చాలా చోట్ల 40 డిగ్రీలకుపైగా ఉష్ణో గతలు నమోదవ ుతుండగా... జనాలు ఉక్కి బిక్కిరి అవుతున్నారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్య ంలో... వాతావరణశాఖ చల్లని కబురు చెప్పి ంది. రాష్ట్రంలో రాగల 4 రోజుల పాటు పలు చోట్ల వర్షాలు పడే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ జిల్లాలకు అలర్ట్ జారీ చేసింది. తెలుగు రాష్ట్రాల్లో భానుడు తీవ్ర రూపం దాల్చు తున్నాడు. రెండు రాష్ట్రాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమో



దవుతున్నాయి. 45 డిగ్రీల వరకు గరిష్ట ఉష్ణోగ్రతలు నమో దవుతు ండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఎండ వేడితో పాటు వడగాల్పులు, ఉక్కబోతతో జనా లు భయపడిపోతున్నారు. రానున్న కొద్ది రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవ కాశముందని వాతవారణశాఖ హెచ్చరిస్తోంది. ఏపీలోని శ్రీకాకుళం, విజయనగరం, పోల వరం, అల్లూరి సీతారామారాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని 301 మండలాల్లో తీవ్ర వడగాల్పులు వీస్తాయని హెచ్చరికలు జారీ చేసింది. ఇక 55 మండలాల్లో సాధారణ వడ గాలులు ఉంటాయని తెలిపింది. ఇక పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, రాయ లసీమ, పార్వతీపురం మన్యం జిల్లాల్లో 43 నుంచి 45 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణో గ్రతలు నమోదవుతాయని తాజాగా అధి కారులు హెచ్చరించారు. వాతావరణ శాఖ తాజా అంచనాలుఇదే సమయంలో తెలంగాణ జిల్లాలకు వర్షాల పైన అలర్ట్స్ జారీ అయ్యాయి. దక్షిణ తెల ంగాణ లోని జిల్లాలపై వర్ష ప్రభావం ఎక్కువగా ఉండనుంది. ఇవాళ ఉదయం 8 గంటలలోపు జోగులాంబ గద్వాల, వనపర్తి, నాగర్ కర్నూల్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరు పులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీచే ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. రానున్న ఆరు ఉష్ణోగ్రతలు చేసింది.


# సికింద్రాబాద్ నుంచి ఏపీ మీదుగా అయోధ్య, పుష్కరాల స్పెషల్: హాల్ట్ స్టేషన్లు

హైదరాబాద్ :సికింద్రాబాద్ నుంచి అయోధ్య- వార ణాశికాశీ- బైద్యనాథ్ ధామ్ పుణ్యక్షేత్ర పేరుతో ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ మరో టూర్ ప్యాకేజీని ప్రక టించింది. పూరీ- బైద్యనాథ్ ధామ్- ప్రయాగ్ రాజ్ వంటి ప్రఖ్యాత పుణ్య క్షేత్రాలు ఈ ప్యాకేజీలో ఉన్నాయి. యమున పుష్కరాలు దీనికి అదనం. యమున పుష్కరాలను పురస్క రించుకుని ప్రయాగ్ రాజ్ లో పుణ్య స్నానాలు ఆచరించే అవకాశం లభించింది. భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఆయా పుణ్యక్షేత్రాలను భక్తులు దర్శించుకోవచ్చు. 9 రాత్రులు/ 10 పగళ్లు సాగే యాత్రా స్పెషల్ ఇది. జూన్ 3వ తేదీన




సికింద్రాబాద్ నుండి ఈ భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరి వెళ్తుంది. మొత్తం 702 సీట్లు అందుబాటులో ఉంటాయి. ఇందులో స్లీపర్- 160, 3ఏసీ- 490, 2ఏసీ- 52. సికింద్రాబాద్ నుంచి బయలుదేరే ఈ ఎక్స్‌ప్రెస్ కు ఖాజీపేట్, వరంగల్, ఖమ్మం, విజయవాడ, గుడివాడ, భీమవరం టౌన్, తణుకు, నిడద వోలు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దు వ్వాడ, పెందుర్తి, విజయనగరం స్టేషన్‌లల్లో హాల్ట్ సౌకర్యం ఉంది. ఆయా స్టేషన్లల్లో ప్రయా ణికులు బోర్డింగ్/డీబోర్డింగ్ అవ్వొచ్చు. తొలుత పూరీ జగన్నాథుడిని దర్శించుకోవచ్చు. అక్కడ ప్రత్యేక పూజలు చేయవచ్చు. కోణార్క్ సూర్య దేవాలయాన్ని సందర్శించవచ్చు. అనంతరం బైద్యనాథ్ ధామ్ కు వెళ్తుంది ఈ ఎక్స్ ప్రెస్. ఇక్కడ విష్ణుపాద ఆలయాన్ని దర్శించుకునే వె స లుబాటు ఉంది. ఆ తర్వాత వారణాశి వెళ్తుంది. కాశీ విశ్వనాథుడు, విశాలాక్షి, అన్నపూర్ణేశ్వరి అమ్మవారి ఆలయాల్లో పూజల్లో పాల్గొనవచ్చు. అక్కడి కారిడార్ సందర్శనం కూడా ఈ టూర్ ప్యాకేజీలో ఉంది. సాయంత్రం గంగా హారతిని తిలకించవచ్చు. దీని తర్వాత అయోధ్య. చారి త్రాత్మక బాల రాముడి ఆలయం, హనుమాన్ గర్హి ఆలయాలను దర్శించవచ్చు. అక్కడి సరయూ నది హారతిలో పాల్గొనవచ్చు. అక్కడి నుంచి ప్రయాగ్ రాజ్ కు చేరుకుంటుంది. యమున పుష్కాల సందర్భంగా అక్కడ త్రివేణి సంగమంలో స్నానం ఆచరించే అవకాశం కల్పించింది ఐఆర్సీటీసీ ఈ టూర్ ద్వారా. ప్రయాగ్ రాజ్ సందర్శనతో ఈ టూర్ ప్యాకేజీ టూర్ ముగుస్తుంది.


## డీలిమిటేషన్‌తో సౌత్ వాయిస్ తగ్గుతుంది: ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



హైదరాబాద్, ఏప్రిల్ 17: డీలిమిటేషన్‌పై కేంద్రం వైఖరి కరెక్ట్ కాదని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం మీ డియాతో మాట్లాడుతూ.. సీట్లు పెరిగితే ప్రస్తుతం నార్త్ రాష్ట్రాలకు - సౌత్ రాష్ట్రాలకు ఉన్న గ్యాప్ డబుల్ అవుతుందని చెప్పారు. సీట్ల పెంపుపై కమిషన్ వేయాలని.. అన్ని రాష్ట్రాల అభిప్రాయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్‌పై అఖిలపక్షం పెట్టాలన్నారు. దేశ భక్తితో కూడిన వైఖరి కాదని... దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్ర ఇది అంటూ మండిపడ ్డారు. నార్త్ రాష్ట్రాల బలంతో శాశ్వతంగా కుర్చీలో కూర్చునే కుట్ర ప్రధాని మోదీ చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ చేసే డీలిమిటేషన్ వల్ల సౌత్ రాష్ట్రాలకు 66 సీట్లు పెరిగితే - నార్త్ రాష్ట్రాలకు 190 సీట్లు దాటుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. 50 శాతం ప్రకారం సీట్ల పెంపు చేస్తే భవిష్యత్తులో దక్షిణ రాష్ట్రాల అవసరం లేకుండా పోతు ందన్నారు. 1970లో ఇందిరా గాంధీ - వాజ పేయి హయాంలో ప్రయత్నం చేసి గొడవ వద్దని వదిలేశారని గుర్తుచేశారు. బీజేపీ చేసే డీలిమిటేషన్ వల్ల సౌత్ రాష్ట్రాలు ప్రత్యేక దేశం కావాలని డిమాండ్ చేసే పరిస్థితి ఉంటుం దన్నారు. ఇదే పద్ధతి ఉంటే సౌత్ రాష్ట్రాలు కేవలం ఓట్లు పేర్కొన్నారు.

# జనగణనలో కొత్త విధానం.. స్వయంగా వివరాలు నమోదు చేసుకునే అవకాశం

**అమరావతి, ఏప్రిల్ 17 :** ఏపీలో జనగణనలో భాగంగా కొనసాగుతున్న సెల్ఫ్ ఎన్యుమ రేషన్‌కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 16వ తేదీ నుంచి 30వ తేదీ వరకు స్వీయ లెక్కింపునకు అవకాశం కల్పించామని ఏపీ సీఎస్ జి.సాయిప్రసాద్ తెలిపారు. ఈ మేరకు సీఎస్ సర్క్యూలర్ జారీ చేశారు. పోర్టల్ ద్వారా ప్రజలు స్వయంగా వివరాలు నమోదు చేసుకోవచ్చని వెల్లడించారు. ప్రజల భాగస్వామ్యం పెంచేందుకు 15 రోజుల ప్రత్యేక అవుట్‌రీచ్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు వివరించారు.
అన్నివర్గాల ప్రజలను చేరుకునేలా థీమాటిక్ డ్రైవ్ కొనసాగుతోందని ఏపీ సీఎస్ వ్యాఖ్యానించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ప్రభుత్వ సిబ్బంది, కార్యాలయాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రముఖులు, సినీ నటులు, క్రీడాకారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. వాఎ+ మహిళలు, ఉపాధి హామీ కార్మికులకు ప్రత్యేక డ్రైవ్‌లు ఉంటాయని తెలిపారు. స్కూల్స్, కాలేజీలు, యూనివర్సిటీల్లో అవగాహన కల్పిస్తామని చెప్పారు. అంగన్‌వాడీ, ఆరోగ్య సిబ్బంది ద్వారా ప్రచారం చేస్తామని వెల్లడించారు. గిరిజన ప్రాంతాలు, శాండీల వరకు విస్తరిస్తున్నట్లు




వివరించారు. రెసిడెంట్ వేల్ఫేర్ అసోసియేషన్స్ మీటింగ్స్ ద్వారా నగరాల్లో ప్రచారం చేస్తామని పేర్కొన్నారు. ఏప్రిల్ 26వ తేదీన "జవఅంబం5ఖ నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. షాపులు, ఫ్యాక్టరీలు, బ్యాంకుల్లో అవగాహన కార్యక్రమాలు, పోలీస్ సిబ్బందికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రతి సెక్రటేరియట్‌లో రోజుకు 10 నుంచి 20 మంది స్వీయ లెక్కింపు లక్ష్యమని అన్నారు. మీడియా ద్వా రా విస్తృత ప్రచారం చేయాలని ఐఅండ్‌పీఆర్‌కు ఏపీ సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. స్వీయ లెక్కింపు పూర్తిగా స్వచ్ఛందం మాత్రమేనని చెప్పుకొచ్చారు. ఎవరినీ బలవంతం చేయొద్దని.. అన్ని శాఖలు సమన్వయంతో కార్యక్రమం విజయవంతం చేయాలని ఏపీ సీఎస్ జి.సాయిప్రసాద్ సూచించారు.

# ఏపీ ఎన్నికల సంఘం కమిషనర్‌గా అనిల్ చంద్ర పునేఠా



**అమరావతి, ఏప్రిల్ 17:** రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్‌గా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అనిల్ చంద్ర పునేఠా నియామకానికి ఆమోదం లభించింది. రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనకు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోద ముద్ర వేశారు. మరికొద్ది సేపట్లోనే అనిల్ చంద్ర పునేఠాను ఎస్ఈసీగా నియమిస్తూ ప్రభుత్వం జీఓను విడుదల చేయనుంది. అనిల్ చంద్ర పునేఠా గతంలో రాష్ట్ర ముఖ్య కార్యదర్శిగా పని చేశారు. ప్రస్తుతం ఆయన విజిలెన్స్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గవర్నర్ ఆమోదం లభించడంతో ప్రభుత్వం కాసేపట్లో అధికారిక జీఓ జారీ చేసి.. అనిల్ చంద్ర పునేఠాకు పూర్తి బాధ్యతలు అప్పగించనుంది. పంచాయతీలు, మున్సిపాలిటీలు, జిల్లా పరిషత్తుల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ నియామకం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. అనిల్ చంద్ర పునేఠా ఐఏఎస్ 1984 బ్యాచ్ అధికారి. రాష్ట్రంలో వివిధ కీలక శాఖల్లో పని చేసిన అనుభవం ఆయనకు ఉంది. గతంలో కొన్ని సందర్భాల్లో ఎన్నికల విషయం తెలిసిందే.

## రూ.20 కోట్ల విలువైన 4,100 కిలోల గంజాయి దహనం



**తిరుపతి జిల్లా, ఏప్రిల్ 17:** రేణిగుంటలో ప్రాంతంలో మూడేళ్లలో పట్టుబడ్డ రూ.20 కోట్ల విలువైన 4,100 కేజీల గంజాయిని అధికారులు దగ్ధం చేశారు. ఎర్రంరెడ్డి పాలెం డంపింగ్ యార్డులో జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, కలెక్టర్ వెంకటేశ్వర్లు సమక్షంలో ఎలక్ట్రికల్ యంత్రం ద్వారా గంజాయి తగులబెట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ.. జిల్లా స్థాయిలో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ, గంజాయి రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. ఎవరైనా గంజాయి సరఫరా చేస్తే.. కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గంజాయి వల్ల యువత భవిష్యత్తు నాశనమవుతుందని, గంజాయి నిర్మూలనకు ప్రజల సహకారం అవసరమని ఎస్పీ కోరారు. గంజాయికి సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు ఎస్పీ సుబ్బరాయుడు సూచించారు. సమాజంతో కలిసి పనిచేస్తేనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యమని జిల్లా కలెక్టర్ వేంకటేశ్వరులు అన్నారు. యువత కోసం అవగాహన కార్యక్రమాల నిర్వహణపై ఎక్కువ దృష్టి పెట్టామని ఆయన వెల్లడించారు.

# కేంద్రాన్ని ఇరుకునపెట్టిన వైసీపీ.. డీలిమిటేషన్ చర్చలో ఆ డిమాండ్..

**అమరావతి, ఏప్రిల్ 17:** దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన మహిళా రిజర్వేషన్ల కల్పనపై ఇవాళ లోక్ సభలో జరుగుతున్న చర్చలో వైఎస్సార్సీపీ తరపున ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడారు. ఇందులో ఆయన డీలివిటేషన్ కు మద్దతిస్తూనే పలు సవరణలు కోరారు. అదే సమయంలో మరో డిమాండ్ ను కూడా మిథున్ తెరపైకి తెచ్చారు. దీంతో అధికార ఎన్డీయే ఇరుకున పడింది. అయితే దీనిపై వెంటనే వైసీపీకి ఎలాంటి హామీ లభించలేదు. నియోజవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులపై చర్చ సందర్భంగా లోక్‌సభలో వైయస్సార్‌సీపీ పక్షనేత పీవీ మిథున్‌రెడ్డి ప్రసంగించారు. ఇందులో నియోజకవర్గాల పునర్విభజనపై చట్టపరమైన హామీలు కావాలని ఆయన కోరారు. అలాగే మహిళల రక్షణకు కఠిన చర్యలు అవసర మన్నారు. దీంతో పాటు ఏపీకి ప్రత్యేక హోదా అన్నది రాష్ట్ర విభజన సమయంలో కేవలం ప్రకటనకే పరిమితం అయిందని, అప్పుడు ఆ అంశాన్ని రాష్ట్ర పునర్‌వ్యవస్థీకరణ చట్టంలో పొందుపర్చలేదని, దీంతో అది ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదని మిథున్ రెడ్డి కేంద్రానికి గురుతు చేశారు. ఆంధ్రప్రదేశ్ విభజన జరిగినప్పుడు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రధాని మన్మోహన్‌సింగ్ ఏపీకి ప్రత్యేక హోదా కల్పిస్తామని పార్లమెంట్‌లో ప్రకటించారని, అప్పటి ప్రతిపక్ష బీజేపీ కూడా విభజిత ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక



హోదా ఇవ్వాలని డిమాండ్ చేసిందని మిథున్ రెడ్డి గుర్తుచేశారు. ఆ రోజు వారు అలా నోటి మాటగా చెప్పారు, కానీ ఆ హామీని నిలబెట్టుకోలేక పోయారన్నారు. అందుకే నిన్నటి చర్చ సందర్భంగా హోం మంత్రి ఏదైతే నోటి మాటగా చెప్పారో దాన్ని బిల్లులో చేర్చాలని వైసీపీ తరఫున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. హోం మంత్రి చేసిన ప్రకటన చట్టబద్ధం కావాలంటే ఆ సవరణను ప్రభుత్వం ఆమోదించాలన్నారు.

# నారీ శక్తి వందన్ బిల్లుపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయి.. మంత్రి సత్యకుమార్ ధ్వజం

**విజయవాడ, ఏప్రిల్ 17 :** నారీ శక్తీ వందనం బిల్లుపై పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అత్యంత బాధ్యతారహితంగా మాట్లాడారని ఏపీ మంత్రి సత్య కుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సాధికారిత బిల్లుపై, మహిళల అభివృద్ధి గురించి మాట్లాడమంటే ప్రధానమంత్రి నరేంద్రమోదీపై అవహేళనగా మాట్లాడారని ధ్వజమెత్తారు. ఒక దేశ ప్రధానిని పట్టుకుని జాదూఘర్, ఓ మ్యాజిషన్ అని, ఓ సైనిక శక్తిని అవహేళన చేసేలా రాహుల్ గాంధీ మాట్లాడారని.. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ.. మోదీపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ అర్హతలు రాహుల్ గాంధీకి ఏమాత్రం లేవు.. దేశ ప్రజలందరికీ రాహుల్ ఫ్రస్టేషన్ అనేది తేటతెల్లమవుతుందని మంత్రి సత్య కుమార్ యాదవ్ విమర్శించారు. ఓ ప్రతిపక్ష నేతగా ఉండాల్సిన అర్హతలు రాహుల్ గాంధీకి ఏమాత్రం లేవని ఎద్దేవా చేశారు. దేశ ప్రధాని మోదీ డెసిషన్, లీడర్ షిప్‌ని ప్రజలందరూ చూశారని వ్యాఖ్యానించారు. దేశ అభివృద్ధి కళ్లముందు కనిపిస్తోందని చెప్పుకొచ్చారు. అంతర్జాతీయంగా భారతదేశానికి ఖ్యాతి తీసుకొచ్చేలా ప్రధాని మోదీ చర్యలు చేపట్టారని ఉద్ఘాటించారు. మన సైనిక శక్తిని, దేశ భద్రతను అవమానించే విధంగా రాహుల్ గాంధీ మాట్లాడటం అత్యంత హేయమని ఆగ్రహించారు. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పేలా ప్రధాని మోదీ అనేక కీలక నిర్ణయాలు



తీసుకున్నారని ప్రస్తావించారు. ప్రజల విజ్ఞతను రాహుల్ గాంధీ ప్రశ్నిస్తున్నారా.. సైనికుల బలం మన దేశ భద్రత సత్తా ఏంటో తెలిసి పాకిస్థాన్ కూడా తమపై దాడులు జరిగాయని ఒప్పుకుందని మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. అలాంటి దేశ భద్రతపై, సైనికులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేశారని తెలిపారు. ఏ శక్తివంతమైన దేశానికి మన దేశం తీసిపోకుండా చేశారని చెప్పారు. నల్లధనాన్ని కట్టడి చేసినందుకు దేశ ప్రజలందరూ స్వాగతించారని అన్నారు. ప్రజల విజ్ఞతను రాహుల్ గాంధీ ప్రశ్నిస్తు న్నారా..? అని దుయ్యబట్టారు. ఎవరి హయాంలో ఎలా పాలనా సాగిందో ప్రజలందరూ మర్చిపోలేదని చెప్పారు. 2జీ స్కాం దగ్గర నుంచి కోల్ స్కాం వరకు లక్షల కోట్లు ఏవిధంగా దోచుకున్నారో అందరికీ తెలుసునని అన్నారు. మహిళల సాధికారత కోసం తీసుకొస్తున్న బిల్లును వ్యతిరేకించటం రాహుల్ గాంధీ మనస్తత్వం ఏంటో అర్థమవుతుందని విమర్శించారు. అవినీతి, ఆరోపణ లేకుండా అత్యంత పారదర్శకంగా మోదీ పాలన అందిస్తున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## తండ్రి మరణాన్ని తట్టుకోలేక బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య.. హైదరాబాద్‌లో విషాదం

**హైదరాబాద్ :** తండ్రి మరణాన్ని తట్టుకోలేక బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. హైదరాబాద్‌లోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ విషాద ఘటన జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. ఏపీలోని ఏలూరు జిల్లా చాట్రాయి ప్రాంతానికి చెందిన చెన్నకేశవులు కుమార్తె జ్ఞానశ్రీ (21) మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతోంది. మైసమ్మగూడలోని ఉమెన్స్ హాస్టల్‌లో ఉంటోంది. కాగా మార్చి 31వ తేదీన చెన్నకేశులు అనారోగ్యంతో మృతిచెందాడు అప్పుడు సొంతూరుకు వెళ్లి అంత్యక్రియల్లో పాల్గొంది. అన్ని కార్యక్రమాలు ముగిసిన తర్వాత రెండు రోజుల క్రితం కాలేజీకి వచ్చింది. బుధవారం కాలేజీలో పరీక్ష రాసిన జ్ఞానశ్రీ గురువారం పరీక్షకు హాజరుకాకుండా హాస్టల్‌లోనే ఉండిపోయింది. మధ్యాహ్నం 3 గంటల సమయంలో హాస్టల్ గదిలో



ఉరివేసుకుంది. ఇది గమనించిన స్నేహితురాళ్లు.. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి వెళ్లి పరిశీలించిన పోలీసులు.. జ్ఞానశ్రీ చేతిలో సూసైడ్ నూట్ గమనించారు. అందులో "మమ్మీ.. డాడీ లేని జీవితం ఊహించు కోలేకపోతున్నా. తమ్ముడు, నువ్వు తాత వద్ద ఉంచండి. నేను డాడీ వద్దకు వెళ్తున్నా" అని అందులో రాసి ఉంది. కాగా, పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని తరలించారు.

## డీలిమిటేషన్ బిల్లుకు మద్దతు ఇవ్వాలంటే, తేల్చేసిన వైసీపీ



**అమరావతి, ఏప్రిల్ 17:** డీలిమిటేషన్ బిల్లు పై వైసీపీ తమ వైఖరి తేల్చి చెప్పింది. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్లు.. డీలిమిటేషన్ బిల్లుల పైన చర్చ జరుగుతోంది. వైసీపీ లోక్ సభా పక్ష నేత మిథున్ రెడ్డి కేంద్రం ప్రతిపాదించిన బిల్లుల పైన స్పందించారు. బిల్లులకు మద్దతు పైన స్పష్టత ఇచ్చారు. ప్రతిపక్షాలపైన రాజకీయంగా పై చేయి సాధించేందుకు డీలివిటేషన్ ఆయుధంగా మారకూడదని సభా వేదికగా మిథున్ రెడ్డి స్పష్టం చేసారు. ఇదే సమయంలో కీలక అం శాలను ప్రస్తావించారు. లోక్ సభలో జరు గుతున్న చర్చలో భాగంగా లోక్‌సభలో నియోజకవర్గాల పెంపు (డీలివిటేషన్) , మహిళా రిజర్వేషన్ బిల్లుపై వైసీపీ ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. డీలి మిటేషన్‌పై ప్రభుత్వం చెబుతున్న అంశాలను లిఖితపూర్వకంగా బిల్లులో పొందుపరచాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రాంతీయ అసమానతలు లేకుండా సమతుల్యంగా నియో జకవర్గాల పెంపు జరగాలని, అన్ని రాజకీయ పార్టీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించేలా ప్రక్రి య ఉండాలని సూచించారు. విపక్షాలను అణ చివేసే విధంగా డీలిమిటేషన్ ఉండకూడదని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలి పారు. ఏపీలో జగన్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం మహిళా రిజర్వేషన్లు కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. మహిళలకు సంక్షేమ పథకాల అమలులో ప్రాధాన్యం కల్పిస్తూ, ఇళ్ల పట్టాలు వమహిళల పేర్లతోనే అందించిన ఘనత కూడా జగ న్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. కాగా, ప్రస్తుతం అధికార పార్టీకి అన్నారు.

# శ్రీకాళహస్తిలో రాహు, కేతు పూజల్లో కీలక మార్పులు కొత్త టికెట్ ధరలు, ఇక నుంచి..

**శ్రీకాళహస్తి :** శ్రీకాళహస్తి భక్తులకు బిగ్ అప్డేట్. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహు, కేతు పూజల్లో కీలక మార్పులు చేసారు. ఈ మేరకు తాజా మార్పులకు ఆలయ పాలక మండలి ఆమోదం తెలిపింది. ఈ పూజల్లో సామాన్య భక్తులతో పాటుగా స్థానికులకు ప్రాధాన్యత కల్పించారు. ఇప్పటి వరకు ఉన్న రూ 500 రాహు – కేతు పూజను రద్దు చేసి ప్రయోగాత్మకంగా రూ 100 కే టికెట్ అందుబాటులోకి తీసుకొచ్చే ప్రతిపాదన చేసారు. ఈ పూజ కోసం తెల్ల రేషన్ కార్డు దారులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిసైడ్ అయ్యారు. తాజా నిర్ణయాలతో సామాన్య భక్తులకు ప్రయోజనకరంగా మారనుంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహు, కేతు పూజల్లో మార్పులు చేస్తూ ధర్మకర్తల మండలి ఆమోదం తెలిపింది. ప్రస్తుతం అమల్లో ఉన్న రూ 500 రాహు – కేతు పూజను రద్దు చేసి ఆ స్థానంలో ప్రయోగాత్మకంగా రూ 100 కే



ఈ పూజ అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. అదే విధంగా ప్రతి బుధవారం 2వేల మంది భక్తులను అనుమతించడంతో పాటు స్థానిక, తెల్ల రేషన్ కార్డుదారులకు ప్రాధాన్యం కల్పించనున్నారు. వెండి సర్పాలు లేకుండానే అందుబాటులో ఉన్న సామగ్రితోనే పూజ పూర్తి చేయిస్తారు. కాగా, ఇదే సమయంలో దక్షిణామూర్తి అభిషేకం టిక్కెట్టు ధర రూ.500గా నిర్ణయించారు. ప్రస్తుతం వెండి ధర పెరిగిన నేపథ్యంలో తాజాగా పూజలు, టిక్కెట్ల ధరల్లో మార్పులు, చేర్పులు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. కాగా, సామగ్రిలో వెండి సర్పాలు లేకుండానే పూజ పూర్తి చేయాలని నిర్ణయించారు. ఇక రూ.750, రూ.1500, రూ.2500 పూజలు యథావిధిగా, ఎలాంటి మార్పులు లేకుండానే కొనసాగిస్తూ రూ.5 వేల పూజలను రూ.6 వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. మారిన టికెట్ ధరలు.. ఇక కొత్తగాకాగా, రూ.500 అంతరాలయ దర్శన టికెట్ కొన్న భక్తులకు ఉచిత లడ్డూ, వడ ప్రసాదం పంపిణీ చేయాలని పాలక మండలి నిర్ణయించింది. అదే విధంగా పూజా టిక్కెట్ల ధరల్లో మార్పు మాత్రమే కాకుండా మౌలిక సదుపాయాల పైనా దృష్టి సారించారు.

# పది ఫలితాల విడుదల ముహూర్తం ఏపీ, తెలంగాణలో ఇలా..

**అమరావతి, ఏప్రిల్ 17:** పదో తరగతి పరీక్షల ఫలితాల వెల్లడి షెడ్యూల్ ఖరారు చేసారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ పది వాల్యుయేషన్ తుది దశకు చేరుకుంది. ఈ నెల 23వ తేదీతో మూల్యాంకనం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆ తరువాత మార్కులు.. ఫలితాల ప్రక్రియ వేగవంతం కానుంది. అదే సమయంలో ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా ఫలితాల విడుదలకు వీలుగా కసరత్తు చేసున్నారు. ఫలితాల తేదీ పైన ఒక అంచనాకు వచ్చారు. తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి ఫలితాల వెల్లడి దిశగా అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఏపీ లో ఇప్పటికే పరీక్షా పత్రాల వాల్యుయేషన్ పూర్తి కాగా, తెలంగాణలో ఈ నెల 23తో పూర్తి చేసే విధంగా షెడ్యూల్ ఫిక్స్ చేసారు. ఏపీలో మార్చి 16వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు జరిగిన పదో తరగతి పరీక్షలకు 6,40,916 మంది విద్యార్థులు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 6వ తేదీ నుంచి ఏప్రిల్ 15 వరకు మూల్యాంకనం కొనసాగింది. ప్రస్తుతం మార్కుల ప్రాసెసింగ్ కొనసాగు తోంది. తొలుత ఈ నెల చివరి వారంలోనే ఫలితాలను ప్రకటించాలని అధికారులు భావించారు. కాగా, తాజాగా మే నెల మొదటి వారం నాటికి పదో తరగతి ఫలితాలు వెల్లడించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఇంటర్ ఫలితాలు వెల్లడి కావటంతో.. సాధ్యం అయిన త్వరగా ఈ నెలాఖరు లేదా వచ్చే నెల తొలి వారంలో ఫలితాలు ప్రకటించనున్నారు. ఈ నెల 30 లేదా ఏప్రిల్ 2,3 తేదీల్లో ప్రకటన కాగా, తెలంగాణలో మార్చి 14న ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 13తో ముగిసాయి. మొత్తం 5.17 లక్షల మంది రెగ్యులర్ విద్యార్థులు రాశారు. తెలంగాణలో పదో తరగతి పరీక్షా పత్రాల వాల్యుయేషన్ ఏప్రిల్ 1 నుంచే ప్రారంభమైంది. ఏప్రిల్ 23వ తేదీతో ఈ మూల్యాంకన ప్రక్రియ పూర్తికానుంది. ఈ ప్రక్రియ పూర్తి



చేసి.. మార్కుల నమోదు ప్రాసెస్ ప్రక్రియకు మరో పదో రోజుల సమయం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో, మే 4 లేదా 5వ తేదీల్లో పదో తరగతి ఫలితాలు వెల్లడించాలని అధికారులు భావిస్తున్నారు. వీలైనంత త్వరగా ఫలితాలు వెల్లడించేందుకు ప్రయత్నం చేస్తున్నామని... ఫలితాల వెల్లడి సమయంలో విద్యార్థుల కు ఎలాంటి ఇబ్బంది లేకుండా పూర్తి సమాచారం ఇచ్చే విధంగా పకడ్బందీగా కసరత్తు చేస్తున్నట్లు వెల్లడించారు. కాగా గత ఏడాది ఏప్రిల్ 30న ఫలితాలు వెల్లడయ్యాయి. ఈ ఏడాది కూడా ఏప్రిల్ 30న లేదా మే మొదటి వారంలో ఫలితాలను ప్రకటించేందుకు సాగుతోంది.

# ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులకూ ఇంప్రూవ్‌మెంట్, వీరికే ఛాన్స్

**అమరావతి, ఏప్రిల్ 17:** ఏపీ ఇంటర్ విద్యార్థులకు బిగ్ అప్డేట్. సెకండ్ ఇయర్ విద్యార్థుల కోసం బోర్డు కీలక ప్రతి పాదన పైన కసరత్తు చేస్తోంది. కొత్తగా సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఇంప్రూవ్ మెంట్ అవ కాశం కల్పించే విధంగా చర్చలు సాగు తున్నాయి. ఇక.. ఇంటర్ పరీక్షల్లో ఉత్తీర్ణులు కాని వారు తమ విద్యా సంవత్సరాన్ని కోల్పో కుండా ఉండేందుకు నిర్వహించే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల తేదీలను అధికారికంగా ప్రకటించింది. అదే విధంగా వచ్చిన మా ర్కులపై అసంతృప్తిగా ఉన్న విద్యార్థులకు లేదా కొద్ది వ ర్కులతో ఫెయిల్ అయిన వారికి బోర్డు మరో అవకాశం కల్పించింది. ఇందుకు సంబంధించిన విధి విధానాలను ఖరారు చేసింది. ఫీజులు.. పరీక్షల తేదీలను వెల్లడించింది. ఏపీ ఇంటర్ బోర్డు కీలక ప్రతిపాదన పరిశీలన చేస్తోంది. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం



ఉత్తీర్ణులైన విద్యార్థులు సైతం మార్కుల మెరుగుకు ఇంప్రూవ్‌మెంట్ రాసుకునే సదుపాయాన్ని కల్పించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఇప్పటి వరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు మాత్రమే ఈ అవకాశం ఉండేది. ఈ సారి సెకండ్ ఇయర్ విద్యార్థులకు అవకాశం కల్పించాలని భావిస్తోంది. ఈ మేరకు తుది చర్చల తరువాత నిర్ణయం అధికారికంగా ప్రకటించనున్నారు. ఇక.. ఇంటర్ సప్లిమెంటరీ జరుగుతాయి.

# ప్రత్యామ్నాయంగా నయా ఇంధనం.. కేంద్రం మాస్టర్ ప్లాన్

**న్యూఢిల్లీ :** పెట్రోల్‌లో ఇథనాల్ కలిపి చమురు దిగుమతుల భారాన్ని తగ్గిం చుకు ంటున్న భారత్, ఇప్పుడు అదే ఫార్ములాను వంట గదిలోకి కూడా తీసుకురావాలని యోచిస్తోంది. దేశంలో పేరుకుపోయిన భారీ బయోఇంధన నిల్వలను దృష్టిలో ఉంచుకుని, దాదాపు 1,000 కోట్ల లీటర్ల అదనపు ఇథనాల్‌ను వాణిజ్య వంట అవసరాలకు మళ్లించాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనిపై రానున్న వారాల్లో ఒక వివరణాత్మక 'శ్వేతపత్రాన్ని' అంతర్-మంత్రిత్వ శాఖల కమిటీకి సమర్పించనున్నారు.

ప్రస్తుతానికి ఈ ప్రతిపాదనను గృహ వినియోగానికి కాకుండా, పెద్ద ఎత్తున వంట గ్యాస్ వాడే హోటళ్లు, రెస్టారెంట్లు మరియు విమానాశ్రయాల్లో ప్రవేశపెట్టాలని కేంద్రం యోచిస్తోంది. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల వల్ల ఎల్‌పీజీ దిగుమతులు కష్టతరంగా మారడంతో, చమురు సంస్థలు గృహ వినియోగానికి ప్రాధాన్యతనిచ్చి వాణిజ్య రంగానికి సరఫరాను తగ్గిస్తున్నాయి. ఈ లోటును పూడ్చడానికి ఇథనాల్ ఒక అద్భుతమైన 'క్లీన్ ఫ్యూయల్'గా ఉపయోగ పడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఖర్చు తక్కువ.. భద్రత ఎక్కువ! వాణిజ్య ఎల్‌పీజీ ధరలతో పోలిస్తే ఇథనాల్ చాలా తక్కువ ధరకే లభించనుంది. వాణిజ్య ఎల్‌పీజీ కిలో ధర సుమారు రూ.103 ఉండగా, హైడ్రస్ ఇథనాల్ ధర కేవలం రూ.70 మాత్రమే. గడిచిన కొన్నేళ్లలో భారత్ దాదాపు రూ.40,000 కోట్ల పెట్టుబడులతో తన ఇథనాల్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 2,000 కోట్ల లీటర్లకు పెంచుకుంది. ఇందులో పెట్రోల్ మిశ్రమానికి పోగా 1,000 కోట్ల లీటర్లు అదనంగా మిగులుతున్నాయి. ఇథనాల్ దహన ప్రక్రియలో హానికర ఉద్గారాలు విడుదల కావు, ఇది పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుంది. చెరకు, మొక్కజొన్న, విరిగిన బియ్యం వంటి వ్యవసాయ ఉత్పత్తుల నుండి ఇథనాల్ తయారవుతుంది. వంట ఇంధనంగా ఇథనాల్ వినియోగం పెరిగితే, పెట్రోలియం కంపెనీల నుంచి రైతులకు నేరుగా మేలు జరుగుతుంది.



ఇది కేవలం ఇంధన భద్రతను పెంచడమే కాకుండా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి దోహదపడుతుంది. ఎల్‌పీజీ కంటే ఇథనాల్‌కు తక్కువ కెలోరిఫిక్ విలువ (7,100 కేలరీలు) ఉన్నప్పటికీ, దాని ధర మరియు లభ్యత పరంగా చూస్తే ఇది వాణిజ్య రంగానికి లాభదాయకమని 'ఆల్ ఇండియా డిస్టిల్లర్స్ అసోసియేషన్' పేర్కొంది. పెట్రోలియం, రవాణా, ఆహార శాఖలతో కూడిన బృందం సాంకేతిక సాధ్యాసాధ్యాలను అంచనా వేసిన తర్వాత, ఈ సరికొత్త ఇంధన విప్లవం పట్టాలెక్కనుంది.

# థార్‌తో ఐదుగురిని ఢీకొట్టిన ఎమ్మెల్యే కొడుకు.. హారన్ మోగిస్తున్నా ఎందుకు తప్పుకోలేదంటూ వాదన

**భోపాల్:** బీజేపీ ఎమ్మెల్యే కుమారుడు థార్ వాహనం నడిపిపాడు. బైక్‌తోపాటు, రోడ్డు పక్కన నడిచి వెళ్తున్న మహిళలపైకి దూసుకెళ్లాడు. ఈ ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులు గాయపడ్డారు. అయితే తాను హారన్ మోగించినప్పటికీ ఎందుకు తప్పుకోలేదంటూ వారిపైనే ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మధ్యప్రదేశ్‌లోని శివపురి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పిచోర్ ఎమ్మెల్యే ప్రీతమ్ లోధి కుమారుడైన దినేష్ లోధి గురువారం సాయంత్రం 7.30 గంటల సమయంలో థార్ వాహనం నడిపాడు. కరేరా ప్రాంతంలో బైక్‌పై వెళ్తున్న ముగ్గురితోపాటు నడుస్తున్న ఇద్దరు మహిళలపైకి థార్‌ను దూకించాడు. వెనుక నుంచి వారిని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులు గాయపడ్డారు. వారిని



ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కరేరా పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, బీజేపీ ఎమ్మెల్యే కుమారుడు దినేష్ లోధి వింత వాదనకు దిగాడు. తాను హారన్ మోగి స్తున్నప్పటికీ రోడ్డు పక్కకు ఎందుకు తప్పుకోలేదని గాయపడిన వారిని ప్రశ్నించాడు. ఈ ప్రమాదానికి వారే కారణమన్నట్లు మాట్లాడాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ అయ్యింది.

# బీజేపీకి లడ్డులా దొరికిన విజయ్, ఆట మొదలు..

**తమిళనాడు:** తమిళనాట ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా మారాయి. త్రిముఖ పోరు హోరా హోరీగా మారుతోంది. ఈ ఎన్నికల్లో హీరో విజయ్ ప్రభావం పైన పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. డీలిమిటేషన్ వ్యవహారాన్ని డీఎంకే సెంటిమెంట్ అస్త్రంగా మార్చుతోంది. ఈ వ్యవహారంలో ఎన్డీఏ ఆత్మరక్షణలో పడినట్లు కనిపిస్తోంది. ఇదే సమయంలో విజయ్ వేస్తున్న ప్రతీ అడుగు ఆసక్తి కరంగా మారుతోంది. ఎన్నికల పోలింగ్ సమీపిస్తున్న వేళ విజయ్ తాజా నిర్ణయం ప్రత్యర్థులకు అస్త్రంగా మారుతోంది. తెలంగాణ సీఎం రేవంత్ హామీలే తన అస్త్రాలుగా విజయ్ భావిస్తున్నట్లు కనిపిస్తోంది. తమిళనాడు ఎన్నికల వేళ టీవీకే మేనిఫెస్టో ను విజయ్ విడుదల చేసారు. ఇందులో ఆకర్షణీయ పథకాలను ప్రకటంచారు. అయితే, కొత్త తరహాలో హామీలను.. విధానాలను వెల్లడిస్తారనే అంచనాల వేళ విజయ్.. ఇతర పార్టీల హామీలనే తాను ఇస్తానని చెప్పటం ద్వారా రాజకీయంగా కొత్త చర్చ మొదలైంది. యువత, కొత్త ఓటర్లు, తటస్థులు విజయ్ వైపు చూస్తున్నట్లు తాజాగా



సర్వే లు వెల్లడించాయి. అయితే, విజయ్ ఇతర పార్టీల హామీలే కాపీ కొట్టారా అనే విధంగా తన మేనిఫెస్టో ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ చేసిన ప్రకటనలను గుర్తు చేస్తున్నాయని అంటున్నారు. కొన్ని చిన్న మార్పులతో తెలంగాణ కాంగ్రెస్ మ్యానిఫెస్టోనే విజయ్ ప్రకటించారనే చర్చ ఇప్పుడు మొదలైంది. విజయ్ తన మేనిఫెస్టోలో ప్రతి కుటుంబానికి ఏడాదికి ఆరు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ హామీలనే కాపీ కొట్టారనే రాజకీయ చర్చఅదేవిధంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నిరుపేద యువతుల వివాహానికి 8 గ్రాముల బంగారం తదితర హామీలను ప్రకటించారు. అదేవిధంగా 60 ఏళ్ల లోపు వయసున్న మహిళలకు బ్యాంకు ఖాతాలో రూ.2,500 నగదు జమ చేస్తామని, ప్లస్-2 వరకు చదువుకునేందు కోసం విద్యార్థులకు ఏటా రూ.15 వేల ఆర్థిక సాయం. ఆ తర్వాత ఉన్నత చదువులకు రూ.20 లక్షల విద్యారుణం ప్రకటించారు. తెలంగాణలో పేద యువతుల వివాహానికి తులం బంగారం ఇస్తామని ప్రకటించగా, విజయ్ మాత్రం 8 గ్రామాలు ఇస్తామని ప్రకటించారు. అదేవిధంగా తెలంగాణలో గ్యాస్ సిలిండర్లకు రూ.500 రాయితీ ఇస్తున్నారు. విజయ్ మాత్రం ఏటా 6 సిలిండర్లు ఉచితంగా ఇస్తామని ప్రటించారు. రైతు రుణమాఫీ విషయంలో సైతం తెలంగాణలో రేవంత్ ఇచ్చిన హామీలే ప్రస్తావన చేసినట్లుగా విమర్శలు మొదలయ్యాయి. దీంతో.. ఈ మేనిఫెస్టో ఎన్నికల్లో విజయ్ కు ఎంత వరకు కలిసి వస్తుందనేది ఆసక్తి కరంగా మారుతోంది.

# మామిడి ప్రియులకు శుభవార్త.. ఈసారి మగ్గబెట్టని పండ్లను తినొచ్చు..

**న్యూఢిల్లీ :** మామిడి పండ్ల సీజన్ వచ్చిందంటే చాలు .. చెట్టు మీద సహజంగా కాసే మామిడి పండ్లు తినాలని అందరూ అనుకుంటారు. కానీ అదంతా గతంలా మారిపోయింది. ఇప్పుడు ఎక్కడ చూసినా కృత్రిమంగా మగ్గబెట్టిన మామిడి పండ్లనే తినాల్సిన పరిస్థితి. చెట్టు మీద కాయగా ఉన్నప్పుడే మామిడిని తెంచేసి కార్బైడ్ చల్లేసి పసుపు రంగులోకి మార్చేసి కస్టమర్లకు అమ్మేస్తే చాలని వ్యాపారులు భావిస్తున్నారు. ఇవి తిన్న జనం ఆస్పత్రుల పాలవుతున్నారు. దీర్ఘకాలిక రోగాల బారిన పడుతున్నారు.

ఈ ఏడాది మామిడి ప్రియులకు అలాంటి బాధలు లేకుండా చేసేందుకు భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ అసురక్షిత ఆహార పద్ధతులపై నిఘాను తీవ్రతరం చేసింది. పండ్లను కృత్రిమంగా పండించే రసాయనాల అక్రమ వాడకాన్ని కట్టడికి రాష్ట్రాలకు తాజాగా



ఆదేశాలు జారీ చేసింది. మామిడి, అరటి, బొప్పాయి వంటి పండ్లను ఇకపై కాల్షియం కార్బైడ్ తో పండించడానికి వీల్లేదని ఆదేశాల్లో పేర్కొంది. ఈ మేరకు కృత్రిమంగా పళ్లను మగ్గబెట్టడంపై పూర్తిగా నిషేధం విధించింది .కాల్షియం కార్బైడ్ వాడకం ప్రమాదకరమని, ఇది ఎసిటిలీన్ గ్యాస్‌ను విడుదల చేయవచ్చని, దానిలో ఆర్సెనిక్, ఫాస్పరస్‌ల ఆనవాళ్లు ఉండవచ్చని ఎఫ్ఎస్ఎస్ఏఐ పేర్కొంది. దీనివల్ల వాంతులు, వికారం, చర్మపు చికాకు, శ్వాస ఇబ్బందులు కలుగుతాయని తెలిపింది. మరోవైపు కాల్షియం కార్బైడ్‌తో పాటు, ఇథెఫాన్ ద్రావణాల దుర్వినియోగం పైనా దృష్టి సారించింది. పండ్లతో ఇథిలీన్‌ను (పౌడర్/ద్రవ రూపంలో) నేరుగా సంబంధం కలిగి ఉండటాన్ని నిషేధించింది. కేవలం నియంత్రిత రైపనింగ్ గదులలో ఎథిలీన్ గ్యాస్ వాడకానికి మాత్రమే అనుమతి ఉంది. అక్రమ పండ్ల పెంపకం నిషేధాన్ని అమలు చేయడానికి, ఖీూూ× రాష్ట్ర ఆహార భద్రతా కమిషనర్‌లకు తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశించింది. మార్కెట్‌లు, నిల్వ, పంపిణీ కేంద్రాలపై నిఘా, నిషేధిత రసాయనాల వాడకానికి అడ్డుకట్టకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించనుంది.

# సుకేష్ చంద్రశేఖర్ కేసులో కీలక మలుపు.. అప్రూవర్‌గా మారనున్న నటి జాక్వెలిన్



**న్యూఢిల్లీ :** మనీలాండరింగ్ కేసులో అరెస్టై జైలులో ఉన్న సుకేష్ చంద్రశేఖర్ కేసు కీలక మలుపు తిరగ బోతుంది. ఈ కేసులో మరో నిందితురాలిగా ఉన్న నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్ అప్రూవర్‌గా మారబోతుంది. ఈ విషయాన్ని ఆమె ఢిల్లీ కోర్టుకు తెలిపినట్లు సమాచారం. దీనిపై స్పందించిన కోర్టు.. తను అప్రూవర్‌గా మారాలనుకుంటున్న విషయాన్ని ఈ కేసును విచారిస్తున్న ఈడీకి చెప్పాలని సూచించింది. దీనికి సంబంధించిన ప్రక్రియ ప్రకారం.. అప్రూవర్‌గా మారాలనుకుంటున్న విషయాన్ని జాక్వెలిన్ ముందుగా విచారణ సంస్థకు తెలియజేయాలి. ఆ తర్వాత వారు ఆమె వాంగ్మూలాన్ని నమోదు చేస్తారు. తర్వాత, ఈ వాంగ్మూలం ఆధారంగా ఆమెను అప్రూవర్‌గా మార్చి, ఈ అంశాన్ని కోర్టు ముందుకు తీసుకురావాలా.. వద్దా అనేది నిర్ణయిస్తారు. మనీలాండరింగ్ కేసులో జాక్వెలిన్ ప్రస్తుతం బెయిల్‌పై ఉంది. ఈ అంశంలో ఆమె సుప్రీం కోర్టును ఆశ్రయించింది. తనపై నమోదైన క్రిమినల్ చర్యలను రద్దు చేయాలని కోరుతూ గతంలో జాక్వెలిన్ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కానీ, దీనికి కోర్టు నిరాకరించింది.

# తమిళనాడు పోలింగ్ కు ముందే విజయ్ కు బిగ్ షాక్

**తమిళనాడు:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల వేళ కీలక పరి ణామాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్య ంగా డీఎంకే, అన్నాడీఎంకే కూటములకు విజ య్ కొత్త పార్టీ టీవీకే గట్టిపోటీ ఇవ్వడంతో పాటు భారీగా ఓట్లు చీల్చబోతున్నట్లు సంకే తాలు వెలువడుతున్న వేళ ఆ పార్టీకి ఎదుం ఁదెబ్బ తగలబోతోంది.) గతంలో డీఎంకేలో మంత్రిగా పనిచేసిన 8 సార్లు ఎమ్మెల్యే అనంతరం దానికి గుడ్ బై చెప్పి విజయ్ పార్టీలో చేరారు. ఇప్పుడు ఆయన ఎన్నికల వేళ టీవీకేకు గుడ్ బై చెప్పేందుకు సిద్ధమవు తున్నారట. టీవీకే కీలక నేత, మాజీ మంత్రి సెంగొట్టయాన్ త్వరలో టీవీకేను వీడబోతున్నట్లు మరో మాజీ మంత్రి ఎం.ఆర్. విజయభాస్కర్ చేసిన వ్యాఖ్యలు తమిళ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. టీవీకే నుచి సెంగోట్టయాన్ బయటకు వచ్చే యోచనలో ఉన్నారని ఆయన తెలిపారు. టీవీకేలో తనకు గౌరవం లభించడం లేదని సెంగోట్టయాయన్ తన సన్నిహితుల వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్లు విజయభాస్కర్ పేర్కొన్నారు. ఒక ప్రైవేట్ టెలివిజన్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో విజయభాస్కర్ మాట్లాడుతూ, తొందరపడి పొరపాటు నిర్ణయం తీసుకున్నానని సెంగోట్టయాన్ వాపోతున్నారని చెప్పారు. 'మీరు అటువంటి తప్పు చేయవద్దు' అని అన్నాడీఎంకేలోని కొందరు కీలక నేతలకు ఆయన సలహా ఇచ్చారని వెల్లడించారు. ఎనిమిది సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సెంగోట్టైయన్, రాజకీయాల్లో ఎంతో అనుభవం ఉన్న సీనియర్ నాయకుడు. గతంలో అన్నాడీఎంకేలో ఎడప్పాడి పళనిస్వామికి వ్యతిరేకంగా నిల్చిన




కారణంగా ఆయనను పార్టీ నుంచి బహిష్కరించారు. ఆ తర్వాత, నటుడు విజయ్ ఏర్పాటు చేసిన టీవీకేలో చేరారు.

ప్రస్తుతం తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. టీవీకే అధినేత విజయ్‌తో పాటు అన్ని పార్టీల నాయకులు, అభ్యర్థులు ఓటర్లను ఆకట్టుకనేందుకు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.

# ట్రావెల్స్ బస్సును ఢీకొట్టిన కారు.. చెలరేగిన మంటలు, 9 మంది మృతి

**బెంగళూరు:** అదుపుతప్పిన కారు, ట్రావెల్స్ బస్సును ఢీకొట్టింది. దీంతో మంటలు చెలరేగడంతో ఆ రెండు వాహనాలు కాలిపోయాయి. కారులో ప్రయాణించిన ఒకే కుటుంబానికి చెందిన 9 మంది మరణించారు. మృతుల్లో నలుగురు పిల్లలున్నారు. కర్ణాటకలోని యాద్గిర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం మధ్యాహ్నం సురపూర్ తాలూకాలోని శాంతాపూర్ క్రాస్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఒక కుటుంబం ప్రయాణిస్తున్న కారు టైర్ పేలిపోయింది. అదుపుతప్పిన ఆ కారు ఎదురుగా వస్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సును ఢీకొట్టింది. ఆ వెంటనే మంటలు చెలరేగాయి. కారు, ట్రావెల్స్ బస్సు పూర్తిగా దగ్ధమయ్యాయి. కాగా, కారులో ప్రయాణించిన ఒకే కుటుంబానికి చెందిన పది



మందిలో 9 మంది మరణించారు. కారులో చిక్కుకున్న ఇద్దరు పిల్లలతో సహా నలుగురు సజీవదహనమయ్యారు. మృతులను కృష్ణ నాయక్ (52), ఆయన భార్య అనంత కళ (45), శరణప్ప (36), ఆయన భార్య నిసర్గ (30), వారి పిల్లలు సిద్ధార్థ (3), అద్విక్ (5), శ్రీనిధి (1.5), శశికళ (30), ఆమె కుమారుడు చందన్ (8)గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. శశికళ మరో కుమారుడైన విరాట్ (10) ఒక్కడే ప్రాణాలతో బయటపడినట్లు చెప్పారు. గాయపడిన ఆ బాలుడ్ని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు కారులో ప్రయాణించిన వారు రాయచూర్ జిల్లాలోని సిర్వార్ తాలూకాకు చెందినవారని పోలీస్ అధికారి తెలిపారు. యాద్గిర్ నుంచి రాయచూర్‌లోని వారి స్వగ్రామానికి కారులో వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు చెప్పారు. అయితే ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బెంగళూరు నుంచి కలబురగికి ప్రయాణిస్తున్నది పోలీస్ అధికారి తెలిపారు. ఆ బస్సులోని 20 మంది ప్రయాణికులు క్షేమంగా ఉన్నారని, వారిని సకాలంలో రక్షించినట్లు చెప్పారు. ఈ ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. కాగా, కారు, బస్సు అయ్యాయి.

# టీసీఎస్ ఘటన అత్యంత తీవ్రమైంది.. మహారాష్ట్ర సీఎం వ్యాఖ్యలు.. అసలు ఏం జరిగింది టీసీఎస్‌లో



**మహారాష్ట్ర :** మహారాష్ట్రలోని నాసిక్ టీసీఎస్ క్యాంపస్‌లో మహిళా ఉద్యోగులపై లైంగిక వేధింపులు, మత మార్పిడుల అంశంపై ఆ రాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఘటన అత్యంత తీవ్రమైనదని ఆయన అభిప్రా యప డ్డారు. నాసిక్‌లోని టీసీఎస్ సంస్థలో మహిళా ఉద్యోగుల్ని కొందరు సీనియర్లు లైంగికంగా వేధించడంతోపాటు, బలవంతంగా మతం మారాలని బెదిరించారు. దీంతో ఈ అంశంపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. ఇప్పటివరకు ఈ కేసులో ఏడుగురు ప్రధాన నిందితుల్ని పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో ఒక మహిళ కూడా ఉంది. మరో మహిళ నిదా ఖాన్ పరారీలో ఉంది. ఈ అంశం ఇప్పుడు దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. దీనిపై మహారాష్ట్ర సీఎం స్పందించారు. "ఇది చాలా తీవ్రమైన అంశం. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఇది ఒక ముఠాగా, ప్రణాళిక ప్రకారం చేసినట్లుగా తెలుస్తోంది. ఇలాంటి ఘటనలో టీసీఎస్ వంటి సంస్థ ఉండటం విచారకరం. అయితే, నిందితుల విషయంలో టీసీఎస్ కఠినంగానే ఉంది. ఈ ఘటనను టీసీఎస్ తీవ్రంగా ఖండించింది. పోలీసులతో టీసీఎస్ సంస్థ సహకరిస్తోంది. టీసీఎస్‌లో ఉన్న ఇలాంటి ముఠా గుట్టును బయటపెడతాం.

# మత మార్పిడిపై దిగ్భ్రాంతికర నిజాలు

**న్యూఢిల్లీ :** ఒక ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ టీసీఎస్‌లో ఉద్యోగం దొరికితే జీవితం స్థిరపడిందని సంతోషించిన యువతులకు అక్కడ నరకం ఎదురైంది. నాసిక్ బ్రాంచ్ లోని ఆఫీసు డెస్కులే వారిని మానసికంగా, శారీరకంగా దోపిడీ చేసే వేదికలుగా మారాయి. టీమ్ లీడర్ల సీట్ల వద్దకు పిలిపించి అసభ్యకరమైన భాషతో వేధించడం నుంచి, మతం మారాలంటూ ఒత్తిడి తెచ్చే వరకు సాగిన ఈ దారుణ ఉదంతం ఇప్పుడు 'నాసిక్ జిహాద్' మోడల్ పేరుతో సంచలనం సృష్టిస్తోంది. ఈ మొత్తం కుట్రలో కీలక పాత్రధారిగా భావిస్తున్న హెచ్‌ఆర్ మేనేజర్ నిదా ఖాన్ ఇప్పుడు పోలీసులకు చిక్కకుండా



దోబూచులాడుతోంది. 18 నుంచి 25 ఏళ్ల లోపు యువతులను టార్గెట్ చేసి, వారిని మత మార్పిడి ముఠాకు ఎరగా వేసిన ఆరోపణలు ఆమెపై ఉన్నాయి. తాజాగా ఆమె గర్భం దాల్చననే సాకు చూపి ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నిస్తుండటం గమనార్హం. బాధితురాలిలా కనిపించేందుకు ఆమె వేస్తున్న ఈ ఎత్తుగడను ప్రాసిక్యూటర్లు గట్టిగా వ్యతిరేకించేందుకు సిద్ధమవుతున్నారు. విషపూరిత సంస్కృతి.. భద్రత పేరుతో నిఘా ఈ కేసులో బాధితులైన మాజీ ఉద్యోగులు వెల్లడించిన నిజాలు వింటే ఒళ్లు గగుర్పొడుస్తుంది. కార్యాలయంలో ఫోన్లు, బ్యాగులు, చివరికి లంచ్ బాక్సులను కూడా లోపలికి అనుమతించకపోవడం వెనుక పెద్ద వ్యూహమే ఉంది. అక్కడ జరిగే అరాచకాలు ఎక్కడా డాక్యుమెంట్ కాకూడదనే ఉద్దేశంతోనే ఈ ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది. మహిళా ఉద్యోగులు పండుగల సమయంలో చీరలు కట్టుకున్నా, బొట్టు పెట్టుకున్నా తౌసిఫ్ అత్తర్ వంటి టీమ్ లీడర్లు వారిని అవమానిస్తూ, ఇస్లాం గొప్పదని బోధించేవారు. ఒక హిందూ సహోద్యోగిని కూడా పక్కా ప్లాన్ ప్రకారం మతం మార్పించిన ఉదంతం ఇక్కడ బయటపడింది. డానిష్ షేక్, రజా మెమోన్ వంటి నిందితులు కార్యాలయం నుంచే హోటళ్లు, రిసార్టులను బుక్ చేసేవారు. యువ మహిళా ఉద్యోగులు తమతో కలిసి వీకెండ్ ట్రిప్పులకు రావాలని తీవ్రమైన ఒత్తిడి తెచ్చేవారు. పెళ్లి చేసుకుంటామని తప్పుడు వాగ్దానాలు చేసి శారీరకంగా వాడుకోవడం, ఆపై మతం మారితేనే పెళ్లి అన్న నిబంధనలు పెట్టడం సాగాయి.

# పెళ్లిలో పదే పదే రసగుల్లాలు తీసుకున్న బాలుడు.. తందూర్ మంటలోకి

**లక్నో:** పెళ్లి వేడుకకు వెళ్లిన బాలుడు విందు సందర్భంగా పలుమార్లు రసగుల్లాలు తీసుకున్నాడు. ఈ నేపథ్యంలో క్యాటరింగ్ సిబ్బంది ఆగ్రహించాడు. ఆ బాలుడ్ని ఎత్తి తందూర్ మంటలోకి విసిరేశాడు. తీవ్రంగా కాలిన గాయాలైన ఆ బాలుడి పరిస్థితి విషమంగా ఉన్నది. ఉత్తరప్రదేశ్‌లోని బస్తీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 11 ఏళ్ల చమన్ తల్లి మరణించడంతో అమ్మమ్మ ఇంట్లో నివసిస్తున్నాడు. ఆ బాలుడు రెండో తరగతి చదువుతున్నాడు. కాగా, ఏప్రిల్ 15న చమన్ తన అమ్మ మ్మతో కలిసి గ్రామంలో జరిగిన బంధువుల పెళ్లి వేడుకకు వెళ్లాడు. విందు సందర్భంగా ఆ బాలుడు పలుమార్లు



రసగుల్లాలు తీసుకున్నాడు. గమనించిన క్యాటరింగ్ కాంట్రాక్టర్ అతడిపై ఆగ్రహించాడు. తొలుత చమన్‌ను పట్టుకుని బెదిరించాడు. ఆ తర్వాత అతడ్ని పైకి ఎత్తి తందూర్ పొయ్యి వద్దకు తీసుకెళ్లాడు. అదుపు తప్పిన ఆ బాలుడు తందూర్ మంటలో పడిపోయాడు.

# ఐపీఎల్‌లో టీ20 సంచలనం..ముంబై పేసర్‌ను పట్టేసిన చెన్నై



ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో గాయాల బారిన ఆటగాళ్ల స్థానంలో కొత్తవాళ్లు అవకాశాలు దక్కించుకుంటున్నారు. ఇప్పటికే ముంబై ఇండియన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ స్క్వాడ్‌లో మార్పులు చేయగా.. గుజరాత్ టైటాన్స్ సైతం కొత్త కుర్రాడిని తీసుకుంది. గాయపడిన టామ్ బ్యాంటన్ స్థానంలో కొన్నార్ ఎస్టెర్‌హుజెన్ స్క్వాడ్‌లో చేర్చుకుంది గుజరాత్. చెన్నై సూపర్ కింగ్స్ సైతం ప్రధాన పేసర్ ఖలీల్ అహ్మద్ స్థానాన్ని ముంబై పేసర్ ఆకాశ్ మధ్వాల్‌తో భర్తీ చేసింది.పంతొమ్మిదో సీజన్‌లో నిరాశపరుస్తున్న గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీ స్క్వాడ్‌లో మార్పులు చేసింది. వేలిగాయంతో బాధ పడుతున్న టామ్ బ్యాంటన్ స్థానంలో దక్షిణాఫ్రికా చిచ్చరపిడుగు కొన్నార్ ఎస్టెర్‌హుజెన్‌తో ఒప్పందం కుదుర్చుకుంది గుజరాత్. పొట్టి క్రికెట్ సంచలనంగా పేరొందిన ఈ కుర్రాడు ఇటీవల కివీస్ గడ్డపై రెచ్చిపోయాడు.అరంగేట్రం సిరీస్‌లో ఆడిన ఐదు మ్యాచుల్లో 145.98 స్ట్రయిక్ రేటుతో 200 పరుగులు సాధించి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డను అందుకున్నాడు కొన్నార్. స్వదేశంలో జరిగే ఎస్ఏ20లో ఎంఐ కేప్‌టౌన్, ప్రిటోరియా క్యాపిటల్స్‌కు ఆడిన అనుభవం కొన్నార్‌కు ఉంది. దాంతో.. బ్యాంటన్ స్థానంలో దూకుడుగా ఆడగల ఈ కుర్రాడిని ర.75 లక్షల కనీస ధరకు సొంతం చేసుకుంది గుజరాత్.ఖలీల్ స్థానంలో మధ్వాల్‌వరసగా రెండు విజయాలతో జోరుమీదున్న చెన్నై సూపర్ కింగ్స్ స్క్వాడ్‌లోకి ఆకాశ్ మధ్వాల్ వచ్చాడు. మ్యాచ్‌లో గాయపడి టోర్నీ మొత్తానికి దూరమైన ఖలీల్ అహ్మద్ స్థానంలో ఈ కుర్రాడికి చోటు దక్కింది. కుడిచేతి వాటం పేసరైన మధ్వాల్ డెత్ ఓవర్లలో వికెట్లు తీయడంలో దిట్ట. 2023 సీజన్‌లో ముంబై ఇండియన్స్ తరఫున బరిలోకి దిగిన ఈ కుర్రాడు 8 మ్యాచుల్లో స్పీడ్‌స్టర్.

# బుమ్రా-హార్దిక్ మధ్య చిచ్చురేపిన పంజాబ్ మ్యాచ్ ఏంటీ కెప్టెన్సీ..



ఇండియన్ ప్రీమియర్ లీగ్ భాగంగా నిన్న రాత్రి పంజాబ్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో ఓటమి పాలైన ముంబై ఇండియన్స్ (ఎబఎఝఖ అఅఎఖఝఅం) జట్టులో చిచ్చు రేగింది. ఇప్పటికే ఆడిన ఐదు మ్యాచ్ ల్లో నాలుగు ఓటములతో ఐపీఎల్ పాయింట్ల పట్టికలో అడుగు నుంచి రెండో స్థానంలో నిలిచిన ముంబై ఇండియన్స్ లో అసహనం పెరుగుతోంది. ముఖ్యంగా నిన్నటి మ్యాచ్ లో హార్దిక్ పాండ్యా కెప్టెన్సీ తీరుపై స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా బహిరంగంగానే అసంతృప్తి వెళ్లగక్కాడు. అసలే ఈ టోర్నీలో వికెట్ రాక ఇబ్బందులు పడుతున్న బుమ్రాకు హార్దిక్ ఫీల్డ్ సెట్టింగ్ లు అస్సలు నచ్చలేదు.పంజాబ్ కింగ్స్ తో మ్యాచ్ సందర్భంగా కెప్టెన్ హార్దిక్ పాండ్యా తీసుకున్న నిర్ణయాలపై స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా అసంతృప్తిగా ఉన్నట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక వీడియోను బట్టి తెలుస్తోంది. నిన్న ఈ ఐపీఎల్ సీజన్‌లో ముంబై ఇండియన్స్ వరుసగా నాలుగో ఓటమిని చవిచూసింది. ముంబై ఇచ్చిన 196 పరుగుల లక్ష్యాన్ని పంజాబ్ కేవలం 16.3 ఓవర్లలోనే ఏడు వికెట్ల తేడాతో ఛేదించడంతో ఆ జట్టు ఘోర పరాజయం పాలైంది. ఈ ఓటమి అనంతరం, హార్దిక్‌పై బుమ్రా తీవ్ర అసంతృప్తితో ఉన్న వీడియో ఒకటి ఎక్స్ లో వైరల్ అవుతోంది.
మ్యాచ్‌లో కీలక సమయంలో ముంబై కెప్టెన్ తన సొంత వ్యూహం ప్రకారం ఫీల్డింగ్‌ను మార్చాలని నిర్ణయించుకోవడం బుమ్రాకు నచ్చలేదు. మొదట వాదనకు దిగినప్పటికీ, బుమ్రా చివరికి తన కెప్టెన్ నిర్ణయానికి తలొగ్గి నిరాశగా కనిపించాడు. అదే ఫుటేజ్‌లో, మ్యాచ్‌లో జట్టు ప్రదర్శన పట్ల తన అసంతృప్తిని సూచిస్తూ, హార్దిక్ ఫీల్డర్లను ఉద్దేశించి ఉద్వేగంగా మాట్లాడటం కనిపించింది. అలాగే పంజాబ్‌తో ఓటమి తర్వాత జట్టు ప్రదర్శనపై విమర్శలు చేయడంలో చేశాడు.

# బ్లాక్ మార్కెట్‌లో ఐపీఎల్ టికెట్లు.. క్యాంటీన్‌లో పనిచేసే వ్యక్తి అరెస్ట్..



ఐపీఎల్ టికెట్ల కోసం అభిమానులు ఎంతో శ్రమపడుతుంటారు. ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో టికెట్ల కోసం పోటీపడతారు. ఇదే అదనుగా కొందరు చేతివాటం చూపిస్తున్నారు. ఒక్కో టికెట్‌పై వేలకు వేలు దండుకుంటూ అవినీతికి తెరతీస్తున్నారు. తాజాగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్ టికెట్లను ఓ వ్యక్తి బ్లాక్‌లో అమ్ముకున్నాడు. చిన్నస్వామి స్టేడియం క్యాంటీన్‌లో పనిచేస్తున్న అతడు.. వంద టికె ట్లను బ్లాక్‌లో భారీ ధరకు అమ్ముతూ పోలీసులకు చిక్కాడు.నిరుడు తొక్కిసలాటతో క్రికెట్‌కు దూరమైన చిన్నస్వామి స్టేడియంలో పది నెలల తర్వాత ఐపీఎల్ మ్యాచ్‌లు జరుగుతున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఆర్సీబీ అదరగొడుతోంది. దాంతో, ఆ జట్టు మ్యాచ్ టికెట్లు హాట్‌కేకుల్లా అమ్ముడవుతున్నాయి. అయితే.. ఈ సమయంలోనే బ్లాక్ మార్కెట్లో టికెట్లు అమ్మకం కలకలం రేపింది. చిన్నస్వామి స్టేడియంలో ఏప్రిల్ 15న ఆర్సీబీ, లక్నో సూపర్ జెయింట్స్‌తలపడ్డాయి. అక్కడి క్యాంటీన్‌లో పనిచేసే చంద్రశేఖర్ అనే వ్యక్తి ఈ మ్యాచ్ టికెట్లను బ్లాక్‌లో అమ్ముతుండగా పోలీసులు పట్టుకున్నారు.ఒక్కో టికెట్‌ను రూ.15,000 నుంచి రూ.19,000లకు అమ్ముతున్న అతడు రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయాడు. అనంతరం విచారణలో కర్నాటక క్రికెట్ సంఘం సభ్యుల్లో ఒకడైన గణేశ్ పరీక్షిత్ తనకు టికెట్లు ఇస్తాడని, తాను వాటిని బ్లాక్‌లో అమ్ముతానని చంద్రశేఖర్ వెల్లడించాడు. దాంతో, కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్త వేగవంతం చేశారు. ప్రస్తుతం పరీక్షిత్ పరారీలో చేశారు.

# డగౌట్‌లో ఫోన్.. రాజస్థాన్ మేనేజర్‌కు లక్ష జరిమానా..



ఐపీఎల్ ఫ్రాంచైజీ రాజస్థాన్ రాయల్స్ మేనేజర్ రోమి భిందర్ భారీ ఊరట లభించింది. ఐపీఎల్ కోడ్ ఉల్లంఘనకు పాల్పడిన అతడిపై బీసీసీఐ అవినీతి నిరోధక శాఖ జాలి చూపించింది. డగౌట్‌లో ఫోన్ ఉపయోగించిన అతడికి భారీ ఫైన్ విధించడంతో పాటు మరోసారి అలాంటి తప్పు చేయకూడదని రోమిని హెచ్చరించింది. కోడ్ ఉల్లంఘి ంచినందుకు రోమికి రూ.1 లక్ష జరిమానా విధించామని శుక్రవారం బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియావెల్లడించాడు.గువాహటిలో ఏప్రిల్ 10న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, రాజస్థాన్ రాయల్స్ తలపడ్డాయి. మ్యాచ్ సమయంలో జట్టు సభ్యులు, కోచింగ్ సిబ్బందితో కలిసి డగౌట్ కూర్చున్న రాజస్థాన్ మేనేజర్ రోమి భిందెర్ ఫోన్ చూస్తూ కనిపించాడు. దాంతో, ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న రిఫరీ అతడిపై ఫిర్యాదు చేశాడు. అయితే.. తాను ఆరోజు మ్యాచ్ వేళ ఎందుకు ఫోన్ ఉపయోగించాల్సి వచ్చింది? అనేది అవినీతి నిరోధక శాఖకు రోమి వివరించాడు.కానీ, అతడి వివరణతో పూర్తిగా సంతృప్తి చెందని అవినీతి నిరోధక విభాగం.. అతడిపై క్రమశిక్షణ చర్యలకు ఆదేశించింది. ఈ చర్యల్లో భాగంగానే రోమికి రూ.1 లక్ష జరిమానా పడిందని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా తెలిపాడు. మొదటి తప్పిదం కాబట్టి.. ఈసారి జరిమానాతో సరిపెట్టామని, మరోసారి నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రోమిని అవినీతి నిరోధక శాఖ హెచ్చరించింది. దాంతో, హమ్మయ్య బతికిపోయాను' అని రాజస్థాన్ మేనేజర్ ఊపిరి పీల్చుకున్నాడు.
ప్రఫుల్, షకీబ్ దెబ్బకుఐపీఎల్ -19లో వైభవ్ సూర్యవంశీ మెరుపులతో వరసగా నాలుగు విజయాలు తడబడింది.

# పాండ్యాలో ఆ లక్షణాలు లేవు.. హిట్‌మ్యాన్‌కే మళ్లీ కెప్టెన్సీ ఇవ్వాలి..



ప్రతి సీజన్‌లో పంజా విసిరే ముంబై ఇండియన్స్ గత రెండు సీజన్లుగా తేలిపోతోంది. పంతొమ్మిదో ఎడిషన్‌ను విజయంతో ఆరంభించినా వరసగా మూడు ఓటములతో ముంబై వెనకబడింది. సొంత మైదానమైన వాంఖడేలోనూ ముంబై పాచిక పారలేదు. లీగ్ దశలో తడబాటులో ప్లే ఆఫ్స్ అవకాశాలు సన్నగిల్లుతున్న వేళ కెప్టెన్సీ మార్పు అనివార్యమని మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ అంటున్నాడు. ఐదుసార్లు ఛాంపియన్ మళ్లీ మునపటి జోరందుకోవాలంటే రోహిత్ శర్మ తిరిగి సారథ్యం అప్పగించాలని తివారీ అభిప్రాయపడ్డాడు.ఐపీఎల్ చరిత్రలో ముంబై ఇండియన్స్ హవానే వేరు. ఏకంగా ఐదుసార్లు టైటిల్ విజేతగా నిలిచిన ముంబై ఈమధ్య కాలంలో తడబడుతోంది. టీ20 సారథిగా మెప్పించిన హార్దిక్ పాండ్యా సారథ్యంలో ఆ జట్టు పేలవమైన ఆటతో నిరాశపరుస్తోంది. పంతొమ్మిదో సీజన్‌లో ఈ మేటి జట్టు ఒకేఒక విజయంతో ప్లే ఆఫ్స్ రేసులో ఆమడ దూరంలో ఉంది. వాంఖడేలో పంజాబ్ కింగ్స్ చేతిలో 7 వికెట్ల తేడాతో హార్దిక్ పాండ్యా బృందం ఓటమిని అభిమానులే కాదు ఫ్రాంచైజీ జీర్ణించుకోలేకపోతోంది. ఈ నేపథ్యంలో కెప్టెన్సీ మార్పుతోనే ముంబై మళ్లీ విజయాల తోవ తొక్కుతుందని మనోజ్ తివారీ అంటున్నాడు. క్రిక్‌బజ్‌తో మాట్లాడిన తివారీ.. మళ్లీ రోహిత్‌ను కెప్టెన్ చేయాలని సూచించాడు.
'యాజమాన్యం ఎక్కడి నుంచి వస్తుంది? ప్రతి ఒక్కరు తమను తాము ఆత్మపరిశీలన చేసుకోవాలి. మీరు ఎలా ఆడుతున్నారు? అనేది గమనించాలి. ఈ ఒక్క ఏడాది మీరు బాగా ఆడడం లేదంటే ఈ తప్పు ఈసారి జరిగిందని కాదు. మీ మూలాలను కూడా తెలుసుకోవాల్సి ఉంటుంది. 2015 నుంచి 2023 వరకూ రోహిత్ సారథ్యంలో ముంబై ఐదుసార్లు ట్రోఫీని ఒడిసిపట్టింది. ఒక కెప్టెన్సీ విషయానికొస్తే.. శ్రేయస్ అయ్యర్ అద్భుతం. అదే ముంబై నాయకుడు మాత్రం వ్యూహాలు పన్నడంలో చాలా బలహీనంగా కనిపిస్తున్నాడు. ఈ సమస్యకు పరిష్కారం ఏంటంటే పాండ్యాను కెప్టెన్సీ నుంచి తప్పించాలి. మళ్లీ రోహిత్‌కే ముంబై పగ్గాలు అప్పగించాలి. ముంబై యాజమాన్యం రోహిత్‌ను సారథిగా తప్పించి అతడికి అన్యాయం చేసింది.

# స్మార్ట్‌ఫోన్ ధరలకు రెక్కలు.. కనీస పెంపు 15 శాతం.. బడ్జెట్ ఫోన్లకే సమస్య




దేశంలో స్మార్ట్ ఫోన్ వినియోగదారులకు షాకిస్తున్నాయి. వరుసగా స్మార్ట్‌ఫోన్ల ధరలు పెరుగుతుండటం వినియోగదారుల్ని కలవరపెడుతోంది. చిప్స్ సహా ఫోన్ కంపోనెంట్స్ ధరలు పెరగడం, కంపెనీలకు లాభాల మార్జిన్లు తగ్గడం, అంతర్జాతీయ పరిణామాల వల్ల పలు ఉత్పత్తుల రవాణా నిలిచిపోవడం వంటివి ఫోన్ల ధరలు పెరగడానికి కారణాలుగా తెలుస్తోంది. ప్రస్తుతం చాలా ఫోన్లు సామాన్యులకు అందుబాటులో లేకుండా ధరలు పెరిగాయి.ఒక కేటగిరి నుంచి ఇంకో కేటగిరిలోకి ధరలు చేరిపోయాయి. గతంలో చాలా కాలం క్రితం విడుదలైన మోడల్స్, ఇంతకుముందు తక్కువ ధరకు లభించిన ఫోన్లు కూడా ఇప్పుడు అధిక ధరలకు దొరుకుతున్నాయి. గత మార్చి నుంచి స్మార్ట్‌ఫోన్ల ధరలు పెరుగుతున్నట్లు మార్కెట్ నివేదికలు చెబుతున్నాయి. అన్ని రకాల ఫోన్ల ధరలు పెరిగాయి. ప్రస్తుతం మార్కెట్లో 200 రకాల స్మార్ట్‌ఫోన్లు ఉండగా, వాటిలో 80 మోడళ్ల ధరలు ఇప్పటికే పెరిగాయి. సగటున 15 శాతం ధరలు పెరిగాయి. త్వరలో మరింత పెరిగే అవకాశాలున్నాయి. ఎక్కువ ధరల ప్రభావానికి గురవుతున్నవి మాత్రం మీడియం, ఎంట్రీ లెవల్ ఫోన్లే. రూ.15,000లోపు ధర కలిగిన ఫోన్లు ఎక్కువగా రేట్లు పెరుగు తున్నాయి. దీంతో ఈ ఫోన్ల అమ్మకాలు ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో 33 శాతం పడిపోయాయి. ఈ తరహా ఫోన్లలో చాలా తక్కువ మార్జిన్లు వస్తుంటాయి.తయారీ, ఇతర ఖర్చులు పెరగడంతో కంపెనీలు ఈ భారాన్ని వినియోగదారులపై మోపుతున్నాయి. దీంతో ఎంట్రీ లెవల్ ఫోన్లు కూడా అందుబాటులో లేకుండా పోయాయి. రూ.15 వేల నుంచి రూ.30 వేల ధరలోపు ఫోన్లు మాత్రం ఎక్కువగా అమ్ముడవుతున్నాయి. మార్కెట్లో వీటి వాటా 35 నుంచి 45 శాతం పెరిగాయి. అయితే, ఇందులో చాలా ఫోన్లు గతంలో బడ్జెట్ రేంజ్‌లోనే ఉండేవి. ఇప్పుడు మీడియం రేంజ్‌లో లభిస్తున్నాయి. దీంతో బడ్జెట్ రేంజ్‌లో ఇప్పుడు సరైన ఫోన్లు లభించడం లేదు. ఇప్పటికే ఫోన్ల ధరల పెరుగుదలతో వినియోగదారులు ఇబ్బంది పడుతుంటే, రాబోయే రోజుల్లో మరో 15 శాతం ధరలు పెరిగే ఛాన్స్ ఉందని మార్కెట్ విశ్లేషకులు అంటున్నారు. కొత్తగా రాబోతున్న ఫోన్లు కూడా వాటి ఫీచర్లతో పోలిస్తే కనీసం 30 నుంచి 40 శాతం ధరలు పెంచి విక్రయించే ఛాన్స్ ఉంది.

# ఆసియాలో అత్యంత ధనవంతుడిగా గౌతమ్ అదానీ.. తర్వాత స్థానంలో అంబానీ.. వారి సంపద ఎంతంటే




ఆసియాలోనే అత్యంత ధనవంతుడిగా నిలిచారు ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ. అంతేకాదు.. మరో భారతీయ వ్యాపారవేత్త ముకేశ్ అంబానీని దాటి ఆయన ఈ స్థానం సంపాదించారు. ప్రపంచంలోనే అత్యంత ధనవంతులైన టాప్ 20 జాబితాను బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ సంస్థ విడుదల చేసింది. ఈ 20 మందిలో ఇండియా నుంచి ఇద్దరు ఉన్నారు. అది గౌతమ్ అదానీ, ముకేష్ అంబానీ. మిగతా వారిలో ఫ్రాన్స్ నుంచి ఒకరు, స్పెయిన్ నుంచి మరొకరు, మెక్సికో నుంచి ఇంకొకరు ఉన్నారు.
ఈ ఐదుగురు మినహా టాప్ 20లో మిగతా 15 మంది అమెరికన్లే ఉండటం విశేషం. ఎప్పట్లాగే ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా ఎక్స్, స్పేస్ ఎక్స్, టెస్లా సంస్థల అధినేత ఎలాన్ మస్క్ నిలిచారు. ఈ జాబితాలో గౌతమ్ అదానీ 19వ స్థానంలో, అంబానీ 20వ స్థానంలో ఉన్నారు. అంబానీ సంపద విలువ 92.6 బిలియన్ డాలర్లు. ఆయన సంపద 8.10 బిలియన్ డాలర్లు పెరిగింది. ఆ తర్వాత స్థానంలో 90.8 బిలియన్ డాలర్లతో అంబానీ నిలిచారు. ఆయన సంపద 16.9 బిలియన్ డాలర్లు తగ్గింది. వారెన్ బఫెట్, బిల్‌గేట్స్, లారి ఎల్లిసన్‌ల ఆదాయం తగ్గి, స్థానాలు దిగజారారు. టాప్ 20 జాబితా ఇది.ఎలాన్ మస్క్ (626 బిలియన్ డాలర్లు), లారీ పేజ్ (286 బిలియన్ డాలర్లు), జెఫ్ బెజోస్ (269 బిలియన్ డాలర్లు), సెర్గీ బ్రిన్ (266 బిలియన్ డాలర్లు), మార్క్ జుకర్‌బర్గ్ ( 239 బిలియన్ డాలర్లు), లారీ ఎల్లిసన్ ( 230 బిలియన్ డాలర్లు), మైకేల్ డెల్ ( 170 బిలియన్ డాలర్లు), జెన్సన్ హాంగ్ ( 164 బిలియన్ డాలర్లు), బెర్నార్డ్ ఆర్నాల్ట్ ( 164 బిలియన్ డాలర్లు), జిమ్ వాల్టన్ ( 150 బిలియన్ డాలర్లు), స్టీవ్ బాల్మర్ ( 148 బిలియన్ డాలర్లు), రాబ్ వాల్టన్ ( 147 బిలియన్ డాలర్లు), అలైస్ వాల్టన్ ( 146 బిలియన్ డాలర్లు), వారెన్ బఫెట్ ( 142 బిలియన్ డాలర్లు), కార్లోస్ స్లిమ్ బిలియన్ డాలర్లు).

# తెలుగు ఫ్యాన్స్ మధ్య 'మ్యాప్' చిచ్చు. కావ్య పాపకు చురకలు



ఐపీఎల్ 2026 సీజన్ సిక్సర్ల హోరుతో కాకుండా వివాదాల జోరుతో తెలుగు రాష్ట్రాల్లో హీట్ పెంచుతోంది. మొన్నటి వరకు కేవలం ఆటగాళ్ల ప్రదర్శనపైనే చర్చ సాగగా, ఇప్పుడు సన్ రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం చేసిన ఒక చిన్న 'లేజర్' ప్రయోగం రెండు తెలుగు రాష్ట్రాల అభిమానుల మధ్య చిచ్చు రాజేసింది. "కావ్య పాప"గా అభిమానులు పిలుచుకునే కావ్య మారన్ తీసుకున్న ఈ నిర్ణయం ఇప్పుడు సోషల్ మీడియాలో భారీ ట్రోలింగ్‌కు దారితీస్తోంది.ఉప్పల్ స్టేడియం వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ వివాదాల్లో టాప్ ప్లేస్‌కు చేరింది. మ్యాచ్ సందర్భంగా స్టేడియంలో ప్రదర్శించిన లేజర్ షో ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అభిమానుల ఆగ్రహానికి కారణమైంది. లోగో పక్కన కేవలం 'తెలంగాణ మ్యాప్'ను మాత్రమే ప్రదర్శించడంపై ఏపీ ఫ్యాన్స్ మండిపడుతున్నారు.రెండు రాష్ట్రాలు విడిపోయి 12 ఏళ్లు దాటినా, ఐపీఎల్ విషయానికి వస్తే ఏపీ, తెలంగాణ అభిమానులందరూ సన్ రైజర్స్ తమ సొంత జట్టుగా భావిస్తారు. కానీ, తాజా లేజర్ షోలో కేవలం తెలంగాణ మ్యాప్ వేసి.. "హ=ఎ కేవలం తెలంగాణకే సొంతం" అనే సంకేతాన్ని ఇచ్చారని ఏపీ ఫ్యాన్స్ ఆరోపిస్తున్నారు. "మేము గుండెల్లో పెట్టుకున్న జట్టు మమ్మల్ని ఇంతగా అవమానిస్తుందా?" అంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఇప్పటికే ట్విట్టర్ అనే ట్యాగ్ వైరల్ అవుతోంది.ఈ వివాదం ఎంత ముదిరిందంటే.. "ఇకపై మాకు హైదరాబాద్ టీమ్‌తో సంబంధం లేదు.. మేము రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సపోర్ట్ చేస్తాం" అంటూ ఏపీ అభిమానులు గట్టిగా సమాధానం ఇస్తున్నారు. అటు తెలంగాణ ఫ్యాన్స్ కూడా తగ్గడం లేదు. "ఏపీ వాళ్లు ఎలాగూ ఆర్సీబీ భక్తులే కదా.. వాళ్లకు మా 'కావ్య పాప' లేజర్ షోతో సరైన బుద్ధి చెప్పింది" అంటూ కౌంటర్లు ఇస్తున్నారు. దీంతో ఐపీఎల్ గ్రూపులు ఇప్పుడు ఏపీ వర్సెస్ తెలంగాణ వార్ జోన్‌లుగా మారిపోయాయి.
కావ్య పాపకు కొత్త తలనొప్పులు!సన్ రైజర్స్ ఓనర్ కావ్య మారన్‌కు ఈ సీజన్ అస్సలు కలిసి రావడం లేదు. రీసెంట్ గా పాకిస్థాన్ బౌలర్ అబ్రార్ అహ్మద్‌ను జట్టులోకి తీసుకోవడంపై ఇప్పటికే దేశవ్యాప్తంగా విమర్శలు వచ్చాయి. ఆ వివాదం చల్లారకముందే, ఇప్పుడు సొంత రాష్ట్రాల అభిమానుల మధ్య ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టేలా లేజర్ షో వేయించారనే ఆరో పణలు ఆమెను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. "టీమ్ బిజినెస్ పెంచుకోవాల్సింది పోయి.. ఇలా సగం మంది పెదవి విరుస్తున్నారు.

# సూర్యకుమార్ కు ఎర్త్- కేప్టెన్ గా ది గ్రేట్ డెస్ట్రాయర్



ఐపీఎల్ 2026 సీజన్‌లో తొలి విజయం తర్వాత ముంబై ఇండియన్స్ గెలుపు ట్రాక్ తప్పింది. ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ జట్టు పరాజయాల పరంపర కొనసాగుతోంది. గురువారం పంజాబ్ కింగ్స్ చేతిలో ఏడు వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఇది వారికి వరుసగా నాలుగో ఓటమి. మొదట బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 195 పరుగులు చేసింది. క్వింటన్ డికాక్ (60 బంతుల్లో 112 పరుగులు నాటౌట్) అద్భుత శతకం సాధించినా, జట్టు విజయం సాధించలేకపోయింది.కేప్టెన్ సూర్యకుమార్ యాదవ్, టాప్ ఆర్డర్ బ్యాటర్ తిలక్ వర్మలు వరుసగా విఫలమౌ తోన్నారు. దీంతో వారిని పక్కన పెట్టాలనే వాదనలు బలంగా వినిపిస్తోన్నాయి. టీమిండియా టీ20 కేప్టెన్సీ బాధ్యతల నుంచి సూర్యకుమార్ యాదవ్ ను తప్పించాలని కోరుతున్నారు. తిలక్ వర్మ, బుమ్రాలపైనా వేటు వేయాలని సూచిస్తోన్నారు. వారి స్థానంలో రజత్ పటిదార్, శ్రేయాస్ అయ్యర్ ను తీసుకోవాలనే అభిప్రాయాలు వ్యక్తమౌతోన్నాయి.సూర్యకుమార్ యాదవ్ ఫామ్ కోల్పోయాడనేది స్పష్టంగా కనిపిస్తోంది. పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌లో గోల్డెన్ డకౌట్ అయ్యాడు. ఐదు ఇన్నింగ్స్‌లలో కేవలం 106 పరుగులు మాత్రమే చేశాడు. ఇది జట్టుకు పెద్ద సమస్యగా మారింది. అతనితో పాటు తిలక్ వర్మ కూడా పేలవ ఫామ్‌లో ఉన్నాడు. టీ20లలో బాగా ఆడినా, ఐపీఎల్ 2026లో మాత్రం పూర్తిగా విఫలమయ్యాడు. ఐదు మ్యాచ్‌లలో 43 పరుగులు మాత్రమే చేశాడు.ఈ మ్యాచ్ శ్రేయస్ అయ్యర్ ఆధిపత్యాన్ని స్పష్టం చేసింది. అతని సూపర్‌మ్యాన్ ఫీల్డింగ్ ఆకట్టుకుంది. జట్టును ముందుండి నడిపించే నాయకత్వ లక్షణాలు, బ్యాటింగ్.. పంజాబ్ కింగ్స్ కు కొత్త మలుపునిచ్చింది. ఈ విజయంతో పంజాబ్ కింగ్స్ 4-0తో అగ్రస్థానానికి చేరింది. ప్రస్తుతం శుభ్‌మన్ గిల్ వన్డే, టెస్టులు, సూర్యకుమార్ యాదవ్ టీ20లకు కెప్టెన్‌లుగా తెలిసిందే.

# "కింగ్" కొడుకు సార్.. మరో బెస్ట్ యాక్టర్ అవార్డు కైవసం..

ఇండియన్ నేషనల్ సినీ అకాడమీ (ఐఎన్‌సీఏ) అవార్డుల వేడుక అట్టహాసంగా నిర్వహించారు. ముంబై వేదికగా జరిగిన ఈ కార్యక్రమానికి టాలీవుడ్ యాక్టర్ రానా, నటి శ్రియ, బాలీవుడ్ నిర్మాత కరణ్ జోహార్ వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. చిత్ర పరిశ్రమలన్నింటినీ ఒకే తాటిపైకి తీసుకొస్తూ.. నిర్వహించిన ఈ ఈవెంట్‌లో చాలామంది సినీ ప్రముఖులు సందడి చేశారు. ఈ అవార్డు వేడుకలో దేశవ్యాప్తంగా పన్నెండు సినీ పరిశ్రమలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. కాగా టాలీవుడ్ నుంచి ఉత్తమ నటుడిగా నాగచైతన్య 'తండేల్' సినిమాకు గాను అవార్డు దక్కించుకున్నారు. కాగా అక్కినేని ఫ్యామిలికి తెలుగు చిత్ర పరిశ్రమలో ఒక ప్రత్యేక స్థానం ఉంది. స్వర్గీయ అక్కినేని నాగేశ్వరరావు టాలీవుడ్ కి ఒక మూల స్తంభం లాగా నిలిచి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకోగలిగారు.



ఆయన వారసుడిగా ఎంట్రీ ఇచ్చిన నాగార్జున సైతం స్టార్ హీరోగా తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నారు. ఇప్పుడు అదే బాటలో నాగ్ కుమారుడు నాగ చైతన్య సైతం దూసుకుపోతున్నారు. నటుడిగా తన ప్రతిభను మరింతగా నిరూపించుకుంటూ, పరిశ్రమలో తన స్థాయిని బలంగా నిలబెట్టుకుంటున్నారు. ఇక ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ పురస్కారాలలో ఉత్తమ నటుడిగా ఎంపిక అయిన విషయం తెలిసిందే. ఇప్పుడు కూడా అలానే మరో ప్రతిష్టాత్మక అవార్డును దక్కించుకొని వార్తల్లో నిలిచారు. ఈ సందర్భంగా నాగ చైతన్య మాట్లాడుతూ.. ప్రతి సినిమా, ప్రతి పాత్ర నుండి ఏదో ఒకటి నేర్చుకుంటామని.. తండెల్ తనకు మరపురాని సినిమా అని కొనియాడారు. తండెల్ రాజు పాత్ర తనకు చాలా విషయాలు నేర్పిందని తెలిపారు. మత్స్యకారుల జీవితాన్ని తెరపైకి తీసుకురావడం మరపురాని ప్రయాణమని అన్నారు. తన విజయంలో కీలక పాత్ర పోషించిన చిత్ర బృందానికి కృతజ్ఞతలు చెప్పారు. వారి అందరి సహకారం లేకుండా తాను ఈ రోజు ఇక్కడ నిలబడలేనని పేర్కొన్నారు. అలానే 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రానికి ఉత్తమ దర్శకుడిగా అనిల్ రావిపూడి, ఉత్తమ హాస్యనటుడిగా మాస్టర్ రేవంత్ అవార్డులు అందుకున్నారు. నటులుగా భారతీయ చిత్ర పరిశ్రమకు వరించాయి.


# 16 ఏళ్ల న్యాయపోరాటం.. నటి తమన్నాకు మద్రాస్ హైకోర్టులో భారీ షాక్!



మద్రాస్ హైకోర్టులో ప్రముఖ నటి తమన్నా భాటియాకు భారీ షాక్ తగిలింది. సుమారు 16 ఏళ్లుగా సాగుతున్న సుదీర్ఘ న్యాయ పోరాటంలో చివరకు ఆమెకు చుక్కెదురైంది. గతంలో 'పవర్ సోప్స్' అనే సంస్థకు బ్రాండ్ అంబాసిడర్‌గా పనిచేసిన తమన్నా, తన ఒప్పంద కాలం ముగిసిన తర్వాత కూడా ఆ సంస్థ తన ఫోటోలను ప్రకటనల్లో వాడుకుందని ఆరోపిస్తూ 2011లో కోర్టును ఆశ్రయించారు. తన అనుమతి లేకుండా ఫోటోలు వాడినందుకు గాను కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ఆమె సివిల్ సూట్ దాఖలు చేశారు.అయితే ఈ కేసును విచారించిన మద్రాస్ హైకోర్టు డివిజన్ బెంచ్, తమన్నా ఆరోపణలకు తగిన సాక్ష్యాధారాలు లేవని స్పష్టం చేసింది. ఆమె సమర్పించిన సబ్బు కవర్లు, ఇతర పత్రాలు సదరు సంస్థ ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘనకు పాల్పడిందని నిరూపించ లేకపోయాయని కోర్టు అభిప్రాయపడింది. గతంలోనే ఒక సింగిల్ జడ్జి ఆమె పిటిషన్‌ను కొట్టివేయగా, దానిని సవాలు చేస్తూ తమన్నా అప్పీల్‌కు వెళ్లారు. తాజాగా జస్టిస్ పి. వేల్మురుగన్, జస్టిస్ కె. గోవిందరాజన్ తిలకవతిలతో కూడిన ధర్మాసనం పాత తీర్పునే సమర్థిస్తూ ఆమె అప్పీల్‌ను పూర్తిగా కొట్టివేసింది. ఈ తీర్పుతో నష్టపరిహారం మిగిల్చింది.

# రామలక్ష్మణులు పండ్ల దొంగలు.. వలస కూలీలు : ప్రకాష్‌రాజ్ వివాదాస్పద వ్యాఖ్యలు

విలక్షణ నటుడు ప్రకాష్ రాజ్ తాజాగా హిందువుల పవిత్ర గ్రంథం రామాయణంపై చేసిన వ్యాఖ్యలు అత్యంత వివాదాస్పదంగా మారి, దేశవ్యాప్తంగా హిందూ సంఘాల ఆగ్రహానికి కారణమయ్యాయి. తాజాగా కేరళలో జరిగిన ఒక సాహిత్య ఉత్సవంలో పాల్గొన్న ప్రకాష్ రాజ్ రామాయణంలోని ప్రధాన పాత్రలైన రామలక్ష్మణులను నేటి కాలపు 'వలస కూలీల'తో పోల్చారు. వారు ఉత్తర భారతం నుండి దక్షిణాదికి వలస వచ్చిన కూలీలని, ఆకలి వేసి ఇక్కడ ఒక పొలంలోకి అనుమతి లేకుండా ప్రవేశించి పండ్లను దొంగిలించారని వ్యాఖ్యానించారు. శ్రీరాముడిని 'పండ్ల దొంగ'గా చిత్రీకరించడం భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచింది.దక్షిణాది గిరిజన య మానిఈ వ్యాఖ్యల్లో ఆయన రావణుడిని ఒక 'దక్షిణాది గిరిజన యజమాని'గా పేర్కొన్నారు. రామలక్ష్మణులు దొంగిలించిన పండ్లు ఉన్న తోట రావణుడిదేనని, ఆ యజమాని తన ఆస్తిని



రక్షించుకోవడానికి ప్రయత్నించాడని కథనాన్ని మార్చి చెప్పారు. రామాయణాన్ని ఉత్తర-దక్షిణ విభేదాలుగా లేదా 'ఆర్య-ద్రావిడ' పోరాటంగా చూపించే ప్రయత్నం చేశారని ఆయనపై విమర్శలు వస్తున్నాయి. రామాయణ ఘట్టాలకు +ూ వంటి అంశాలను జోడించి ఆయన ఎద్దేవా చేశారు. పండ్లు దొంగిలించినందుకు శూర్పణఖ వారిని నిలదీసిందని, దానికి జరిమానాగా 2000 డాలర్లు, జీఎస్టీ చెల్లించాలని డిమాండ్ చేసిందని వ్యాఖ్యానించారు. పవిత్ర ఇతిహాసాన్ని ఇలా హాస్యాస్పదంగా మార్చడంపై నెటిజన్లు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఈ వ్యాఖ్యలు మత విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉన్నాయని పలువురు న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే ఆయనపై మత మనోభావాలను దెబ్బతీసినందుకు క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఒకవైపు భావ ప్రకటన స్వేచ్ఛ అని ఆయన మద్దతుదారులు అంటున్నా, మెజారిటీ ప్రజలు మాత్రం ఇది కేవలం పబ్లిసిటీ కోసం లేదా ఒక వర్గాన్ని కించపరచడానికి చేసిన ప్రయత్నమని భావిస్తున్నారు. ఈ వివాదం ఆయన సినీ కెరీర్‌పై కూడా ప్రభావం చూపుతోంది. ఆయన నటిస్తున్న పెద్ద సినిమాల నుండి ఆయన్ను తొలగించాలని సోషల్ మీడియాలో భారీ డిమాండ్లు వస్తున్నాయి. ముఖ్యంగా తెలుగు, కన్నడ రాష్ట్రాల్లో ఆయనపై నిరసనలు వ్యక్తమవుతున్నాయి.

# మరో స్టాండప్ కమెడియన్ అరెస్ట్.. పవన్ కల్యాణ్‌పై వ్యాఖ్యలే కారణం



ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో విశాఖపట్నానికి చెందిన స్టాండప్ కమెడియన్ రఫీక్ మొహమ్మద్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. తన కామెడీ షోల ద్వారా వీరిద్దరి వ్యక్తిగత జీవితాలపై వ్యంగ్య విమర్శలు చేసిన వీడియోలు వైరల్ కావడంతో, మచిలీపట్నానికి చెందిన జనసేన నాయకుడు సాయన శివనారాయణ ఫిర్యాదు మేరకు చిలకలపూడి పోలీసులు ఈ చర్య తీసుకున్నారు. గురు వారం రాత్రి విశాఖలోని రఫీక్ నివాసానికి వెళ్లిన పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని, అక్కడి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ మీదుగా మచిలీపట్నం తరలించారు. కొద్దిరోజుల క్రితమే ఇదే తరహా ఆరోపణలతో అనుదీప్ కటికల అనే మరో కమెడియన్‌ను కాకినాడ పోలీసులు ఉత్తరప్రదేశ్‌లో అరెస్ట్ చేయగా, ఇప్పుడు రఫీక్ మొహమ్మద్ అరెస్ట్ కావడం టాలీవుడ్ మరియు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రఫీక్ వ్యక్తిగత వివరాలు నెట్టింట లీక్ కావడంతో అతడికి బెదిరింపు కాల్స్ వస్తున్నాయని సమాచారం అందుతుండగా, ప్రజాప్రతినిధులపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు.

# నటసింహంతో డింపుల్ సెల్ఫీ.. సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్న ఫొటోలు




నటసింహం నందమూరి బాలకృష్ణ, యువ నటి డింపుల్ హయాతి కలిసి చేసిన సందడి ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గుంటూరులో జరిగిన ఒక ప్రైవేట్ కార్యక్రమం కోసం వీరిద్దరూ కలిసి ప్రయాణించడమే కాకుండా, అక్కడ దిగిన ఫొటోలు అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. గుంటూరులోని లక్ష్మీపురంలో ఒక ప్రముఖ జ్యువెలరీ షోరూమ్ ప్రారంభోత్సవానికి బాలకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయనతో పాటు డింపుల్ హయాతి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరిద్దరూ హైదరాబాద్ నుంచి గుంటూరుకు ఒకే ప్రత్యేక హెలికాప్టర్‌లో ప్రయాణించారు. ఈ ప్రయాణ సమయంలో డింపుల్ హయాతి క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తూ అల్లరి చేశారు

# ఏప్రిల్ 24న మరోసారి ప్రేక్షకుల ముందుకు రానున్న 'ఓ అందాల రాక్షసి'

మల్టీ టాలెంటెడ్ నటుడు మరియు దర్శకుడు షెరాజ్ మెహదీ రూపొందించిన విభిన్నమైన చిత్రం 'ఓ అందాల రాక్షసి'. గతంలో విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను అలరించి మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఇప్పుడు ప్రేక్షకుల నుంచి వస్తున్న విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న చిత్ర బృందం, ఈ చిత్రాన్ని ఏప్రిల్ 24న భారీ స్థాయిలో రీ-రిలీజ్ చేయాలని నిర్ణయించింది. ఈ రీ-రిలీజ్ వేడుకలను పురస్కరించుకుని హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రత్యేక ప్రదర్శనను ఏర్పాటు చేయగా, అనంతరం చిత్ర యూనిట్ మీడియా సమావేశాన్ని నిర్వహించి సినిమా విశేషాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు షెరాజ్ మెహదీ మాట్లాడుతూ, సమాజంలో నేటి కాలంలో అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలను మరియు వారికి




జరుగుతున్న అన్యాయాలను దృష్టిలో ఉంచుకుని ఈ కథను సిద్ధం చేసినట్లు తెలిపారు. గ్లామర్ హంగుల కంటే కూడా బలమైన కథాంశానికి ప్రాధాన్యతనిస్తూ రూపొందించిన ఈ సినిమా, పూర్తిగా మహిళా సాధికారత నేపథ్యంలో సాగే ఉమెన్ ఓరియెంటెడ్ చిత్రమని ఆయన పేర్కొన్నారు. అమాయక మహిళలు సమాజంలో ఎలా మోసపోతున్నారో, ఆ మోసాల వెనుక ఉన్న వాస్తవ పరిస్థితులను ఈ చిత్రం కళ్ళకు కట్టినట్లు చూపిస్తుందని, అలాగే ఇటువంటి నేరాలకు పాల్పడే వ్యక్తులకు తగిన శిక్ష పడాల్సిం దేననే బలమైన సామాజిక సందేశాన్ని ఈ చిత్రం అందిస్తుందని ఆయన వివరించారు. సినిమాను గతంలో మిస్ అయిన వారు లేదా మళ్ళీ చూడాలనుకునే వారు థియేటర్లకు వచ్చి ఈ ప్రయత్నాన్ని ఆదరించాలని కోరారు. మహిళలపై జరుగుతున్న వేధింపులు, అత్యాచారాల వంటి దురాగతాలను ఎండగడుతూ, ఇటువంటి నేరాలకు పాల్పడే వారికి చట్టం ద్వారా లేదా ఇతరత్రా ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయో ఈ చిత్రంలో చాలా ప్రభావవంతంగా చూపించారు. కేవలం తెలుగులోనే కాకుండా కన్నడలో 'ఓ సుందర రాక్షసి' పేరుతో పొందింది.

# 'సంక్రాంతికి వస్తున్నాం' నాకు చాలా స్పెషల్.. 'ఐఎన్‌సీఏ' అవార్డుల వేడుకలో అనిల్ రావిపూడి



విక్టరీ వెంకటేష్ హీరోగా బ్లాక్ బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కించిన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చి బ్లాక్ బస్టర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రికార్డులను సృష్టించడమే కాకుండా తాజాగా ప్రతిష్టాత్మక అవార్డును కూడా సొంతం చేసుకుంది.

ముంబైలో జరిగిన ఇండియన్ నేషనల్ సినీ అకాడమీ అవార్డుల వేడుకలో అనిల్ రావిపూడి తెలుగు విభాగంలో 'ఉత్తమ దర్శకుడు' పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కెరీర్‌లో 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా అత్యంత ప్రత్యేకమైనదని తెలిపాడు. కేవలం రూ. 50 కోట్ల రూపాయల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 300 కోట్ల రూపాయలకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించి, పెట్టిన పెట్టుబడికి ఆరు రెట్ల లాభాలను తెచ్చిపెట్టడం ఒక దర్శకుడిగా తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని ఆయన వెల్లడించారు. ఈ సినిమాకు కమర్షియల్ సక్సెస్‌తో పాటు విమర్శకుల ప్రశంసలు మరియు జాతీయ స్థాయి అవార్డు దక్కడం పట్ల అనిల్ రావిపూడి హర్షం వ్యక్తం చేశారు.


# 'పాపం ప్రతాప్' రివ్యూ.. తిరువీర్ ఖాతాలో మరో వైవిధ్యమైన సినిమా



వైవిధ్యమైన కథాంశాలను ఎంచుకుంటూ టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటులలో తిరువీర్ ఒకడు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'పాపం ప్రతాప్'. ఈ సినిమాకు ఎస్పీ దుర్గా నరేశ్ దర్శకత్వం వహించగా.. అజయ్ ఘోష్, రాశి, పాయల్ రాధాకృష్ణ, దేవి ప్రసాద్, గోపరాజు రమణ, రవి ఆంటోని, రఘుబాబు, ప్రసాద్ బెహరా తదితరులు కీలక పాత్రల్లో నటించారు. 90వ దశకంలోని పల్లెటూరి నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం నేడు విడుదల కాగా.. ఈ సినిమా ప్రేక్షకులను ఏ మేరకు అలరించిందో చూద్దాం.కథప్రతాప్ (తిరువీర్) చిన్నప్పటి నుంచి బుజ్జమ్మ (పాయల్ రాధాకృష్ణ)ను ప్రాణంగా ప్రేమిస్తాడు. పెద్దల అంగీకారంతో వారిద్దరూ పెళ్లి చేసుకుంటారు. అయితే, పెళ్ళైన మూడు రోజులకే వారి సంసారంలో తుఫాను రేగుతుంది. ప్రతాప్‌లో ఏదో లోపం ఉందంటూ బుజ్జమ్మ అలిగి పుట్టింటికి వెళ్లిపోతుంది. ఆ సమస్య ఏమిటో అందరి ముందు చెప్పకుండా, ప్రతాప్ తన తప్పు తనే తెలుసుకుని సరిదిద్దుకోవాలని కండిషన్ పెడుతుంది. అసలు ప్రతాప్‌కు ఉన్న ఆ సమస్య ఏమిటి? భార్యను తిరిగి తన చెంతకు తెచ్చుకోవడానికి ప్రతాప్ పడ్డ పాట్లు ఏమిటి? చివరకు ఈ జంట ఎలా కలిశారు? అన్నదే ఈ సినిమా ప్రధాన ఇతివృత్తం.విశ్లేషణదర్శకుడు ఎస్పీ దుర్గా నరేష్ ఒక సున్నితమైన అంశాన్ని పల్లెటూరి హాస్యంతో ముడిపెట్టి ఈ కథను అల్లారు. గోదావరి జిల్లాల నేపథ్యంలో సాగే మొదటి సగం సినిమా చాలా ఆహ్లాద ˇకరంగా, సరదా సన్నివేశాలతో సాగిపోతుంది. ప్రతాప్ తన సమస్యను వెతుక్కునే క్రమంలో వచ్చే కొన్ని సీన్లు కాస్త సాగదీసినట్లు అనిపించినప్పటికీ, ద్వితీయార్థంలో వచ్చే ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్స్ కథకు బలాన్ని ఇచ్చాయి. సినిమా క్లైమాక్స్ మరియు రచ్చబండ వద్ద జరిగే పంచాయితీ సన్నివేశాలు కడుపుబ్బ నవ్విస్తాయి. సందర్భోచితమైన హాస్యం ఈ చిత్రానికి పెద్ద ప్లస్ పాయింట్. అయితే, కథానాయిక తన వ్యక్తిగత సమస్యను అంత పెద్ద పంచాయితీ ముందుకు తీసుకెళ్లడం అనేది కొంత నాటకీయంగా అనిపిస్తుంది. ఎడిటింగ్ విషయంలో మరికొంత జాగ్రత్త వహించి ఉంటే సినిమా ఇంకా వేగంగా ఉండేది.నటీనటుల ప్రతిభఅమాయకమైన ప్రతాప్ పాత్రలో తిరువీర్ జీవించేశారు. సీరియస్ పాత్రలే కాకుండా కామెడీని కూడా తాను పండించగలనని మరోసారి నిరూపించుకున్నారు. బుజ్జమ్మ పాత్రలో పాయల్ చక్కగా ఒదిగిపోయింది. తన మొండితనాన్ని, ప్రేమను రెండింటినీ బాగా పండించింది. అజయ్ ఘోష్ తనదైన శైలిలో నవ్వించగా, చాలా కాలం తర్వాత వెండితెరపై కనబరిచారు.

# రూ. 215 కోట్ల మనీలాండరింగ్ కేసు.. అప్రూవర్‌గా మారతానన్న జాక్వెలిన్

రూ. 215 కోట్ల మనీలాండరింగ్ కేసులో నిందితురాలిగా ఉన్న బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్ తాజాగా ఒక సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. ఈ కేసులో తాను అప్రూవర్‌గా మారేందుకు సిద్ధమని ఆమె ఢిల్లీలోని పటియాలా హౌస్ కోర్టుకు విన్నవించడంతో ఈ కేసులో భారీ ట్విస్ట్ నెలకొంది. శుక్రవారం నాడు జరిగిన కోర్టు విచారణ సందర్భంగా జాక్వెలిన్ తరపు న్యాయవాదులు ఈ ప్రతిపాదనను కోర్టు ముందు ఉంచారు. ప్రధాన నిందితుడు సుకేశ్ చంద్రశేఖర్‌కు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పేందుకు, దర్యాప్తు సంస్థలకు పూర్తి స్థాయిలో సహకరించేందుకు ఆమె అంగీకరించారు. అప్రూవర్‌గా మారడం ద్వారా ఈ కేసులో ఆమెకు శిక్ష నుంచి మినహాయింపు లేదా కొంత ఊరట లభించే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు.ఇక నటి అభ్యర్థనపై స్పందించిన కోర్టు, దీనిపై నిబంధనల ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించింది. ముందుగా జాక్వెలిన్ తన అభ్యర్థనను దర్యాప్తు సంస్థ అయిన ఈడీకి అధికారికంగా సమర్పించాల్సి




ఉంటుంది. ఈడీ అధికారులు ఆమె స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసిన తర్వాతే, ఆమెను అప్రూవర్‌గా అంగీకరించాలా వద్దా అనే దానిపై తుది నిర్ణయం తీసుకుంటారు. దీనిపై స్పందన తెలియజేయాలని కోరుతూ ప్రాసిక్యూషన్‌కు కోర్టు నోటీసులు జారీ చేస్తూ, తదుపరి విచారణను ఏప్రిల్ 20కి వాయిదా వేసింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసులో సుకేశ్ ద్వారా జాక్వెలిన్ మరియు ఆమె కుటుంబ సభ్యులు సుమారు రూ. 10 కోట్ల విలువైన ఖరీదైన బహుమతులు పొందారని ఈడీ ఇప్పటికే అభియోగాలు మోపింది. గతంలో ఈ కేసును కొట్టివేయాలని ఆమె చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తెలుస్తోంది.

**Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567**